సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 22 నవంబర్ 2023 పేజీలు 12



ఎస్‌బిఐలో 8773 క్లర్క్ ఉద్యోగాల భర్తీ



ఎకానమి

కరెంట్ అఫైర్స్

Reasoning

# ఉద్యోగసాధనకు 'త్రిరత్నాలు'

General English ★ TS SI of Police(Mains)Exam




పాలిటీ




సొసైటీ



జాగ్రఫీ

సూర్య
బుధవారం 22 నవంబర్ 2023

పోటీ పరీక్షల ప్రత్యేకం

# ఉద్యోగ సాధనకు త్రిరత్నాలు

**పోటీ పరీక్షల సాధనలో భాగంగా మనం బండిల్ ఆఫ్ బుక్స్ చదువుతాం. మెటీరియల్ చదువుతాం. రకరకాల ఎడ్యుకేషన్ వీడియోలు చూస్తుంటాం. జ్ఞానాన్ని పెంచుకుంటాం. వెబ్‌సైట్‌లను శోధిస్తాం. ఇదంతా బాగానే ఉన్నది. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే వారందరూ ఇప్పుడు మనం చెప్పకున్నవి చదవ వలసిందే. మరి, కొందరికే ఉద్యోగాలు ఎందుకు వస్తున్నాయి? మిగిలిన వారికి ఎందుకు రావటం లేదు...?**

దీనికి మీరు సులువుగా ఆన్సర్‌ని చెప్పవచ్చు. అదేమంటే, పోస్టులు తక్కువగా ఉంటాయి కాబట్టి రాసినవారందరికీ జాబ్స్ రావుకదా! ఇది నిజమే. ఈసారి గ్రూప్–2లో వేయి ఉద్యోగాలకు ప్రకటన రాబోతున్నది కదా! మరి ఆ వేయి మంది ఎవరు? అందులో మీరెందుకు ఉండకూడదు? వేయిమంది కదా! మీరు లేకపోతే ఎలా? గ్రూప్–1 లాగా 100 లేదా 100లోపు ఉద్యోగాలు కాదు కదా! వేయి ఉద్యోగాలు కదా! మరి ఆ వేయి ఉద్యోగాలు ఎవరికి? మీకు కాదా? మీ కోసం కాదా?


ఇపుడు వినండి! ఫలానా రవి చదివిన పుస్తకమే నేనూ చదివాను, ఫలానా లక్ష్మి చదివిన టాప్ ఫైవ్ మోడల్ పేపర్స్‌ని నేనూ సాల్వ్ చేసాను. కృష్ణవిన్న ఆన్‌లైన్ క్లాసులే నేనూ తీసుకొని విన్నా. మరి జాబ్ వాళ్ళకెలా వచ్చింది? మాకెందుకు రాలేదు? యస్! ఎందుకు రాలేదంటే, మనలో ఏవో ఆలోచనా లోపాలున్నాయి. బద్ధకం ఉంది, నిస్సత్తువ ఉంది, అతిగా మాట్లాడడం ఉంది, ఈర్ష్యా ద్వేషాలున్నాయి, స్వీయ క్రమశిక్షణ పాటించకపోవటం ఉంది. మన పనిమీద మనం దృష్టి పెట్టకుండా, వేరేవాళ్ళ పనులపై దృష్టి పెట్టడం లాంటి అనేక మానసిక లక్షణాల వల్ల, ఇవి మనలో, మనపై డామినేట్ చేయడం వలన, మనం జాబ్ సాధించలేకపోతున్నాం. పరుగుపందెంలో వెనుకబడి పోతున్నాం. మీరు చెప్పండి!? ఒకమ్మాయిని లేదా అబ్బాయినో పీకల్లోతున ప్రేమలో పడి ఉంటాము.

ఈ ఆలోచనలు మదినుండా పెట్టుకొని, ఎస్సై పరుగు పందెంలో పరిగెత్తగలమా? కుదురుగా ఒక అరగంట కూర్చొని చదవగలమా? ఎందుకంటే మానసిక బలహీనత వల్ల అలుపు వస్తుంది. ఆ! ఏం చేద్దాంలే? అనే నిస్సత్తువ ఆవరిస్తుంది. కనుక మానసికత ముఖ్యం. మీరు జీవితంలో ఏది సాధించా లన్నా మెంటల్‌గా బలంగా ఉండాలి. కనుక పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న మీరు ముఖ్యంగా ఇపుడు మనం చెప్పుకోబోయే మానసిక బలహీనతలను ఖచ్చితంగా అధిగమించాలి. అపుడు లక్ష్యాన్ని సులువుగా ఛేదించగలము.

**అతిగా మాట్లాడటం :**

ఒక్కసారి యూట్యూబ్ షార్ట్స్ చూడండి. జనాలు ఎంతగా బి.పి.లు తెచ్చుకుంటున్నారో! అవసరం అయిందీ మాట్లాడి, అవసరం లేనిదీ మాట్లాడి ప్రమాదాన్ని పైకి తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ చూసిన .. కాదు కాదు ...విన్న మనం, వారిలో పరకాయ ప్రవేశం చేసి మనం కూడా కాలగతిలో కొట్టుకుపోతున్నాం. ఎంత దారుణం? ప్రభుత్వాల గురించి, పాలకుల గురించి, పరిస్థితుల గురించి, ఆకాశం గురించి, అందులోని అంత రిక్షం గురించి మనకు ఏమీ తెలియకపోయినా ఇష్టం వచ్చినట్లు వాగేయడం. కానీ మనం మాట్లాడితే మీనింగ్ ఉండాలి. కాలు జారినా తీసుకోగలం. నోరుజారితే ఇక అంతే.

**పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే వారందరూ దాదాపుగా ఒకటే పుస్తకాలు చదువుతారు. మరి, కొందరికే ఉద్యోగాలు ఎందుకు వస్తున్నాయి..? జాబ్ వాళ్ళకెలా వచ్చింది..? మాకెందుకు రాలేదు..? చాలా మందికి వచ్చే సందేహమే ఇది... యస్! ఎందుకు రాలేదంటే, మనలో ఏవో ఆలోచనా లోపాలున్నాయి. మీరు జీవితంలో ఏది సాధించాలన్నా మానసికంగా బలంగా ఉండాలి. పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న మీరు ముఖ్యంగా ఇపుడు మనం చెప్పకోబోయే మానసిక బలహీనతలను ఖచ్చితంగా అధిగమించాలి. ఈసారి గ్రూప్-2లో వేయి ఉద్యోగాలకు ప్రకటన రాబోతున్నది కదా! మరి ఆ వేయి మంది ఎవరు? అందులో మీరెందుకు ఉండకూడదు? వందో రెండొందలో కాదు....వేయిమంది కదా..! మీరు లేకపోతే ఎలా?**



ముఖ్యంగా పోటీ పరీక్షల యజ్ఞంలో ఉన్న మనం ఎంత జాగ్రత్తగా ఉండాలి? ఎంత జాగ్రత్తగా మాట్లాడాలి? తెలిసిన వారిపట్ల కావచ్చు, తెలియని వారిపట్ల కావచ్చు మనం మాట్లాడేటపుడు ఒక్కసారి నాలిక నుండి మాట బయటికి వచ్చేటపుడు కొద్దిగా ఆలోచించి మాట్లాడాలి. ఆ! ఏముందిలే! అని మాట్లాడేస్తాము. దీనివల్ల నీవు క్రేజీ హీరో కావచ్చు. కానీ ఆ తర్వాత నీవు పడే కష్టాలకి తోడు ఎవరూ రారు. ఎవరో నెగిటివ్ ఫెలో ఏదో ఒకటి ప్రచారం చేసుకుంటూ తిరుగుతూ ఉంటారు.

**ఉదా:** నోటిఫికేషన్‌లు రావంట! దీనివల్ల సీరియస్ ఏస్పిరెంట్స్ జాగర్తగా ఉండాలి. తమ మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసుకోకూడదు. దెబ్బ తీసుకున్నారా! జాబ్ రాదు. చదవ బుద్ధి కాదు. కాబట్టి ఇలాంటి వార్తలకి దూరంగా ఉండాలి. నిలవరించుకునే మనస్తత్వాన్ని కలిగి ఉండాలి. ఇంకొకడు అంటాడు.. ఉద్యోగాలు అమ్మేస్తున్నారట... అని. ఇతను చూసింది లేదూ, పెట్టింది లేదు. ఇది తప్పు అని తెలిసికూడా మనం కూడా అతిగా స్పందించడం. ఎక్కువగా మాట్లాడడం లేదా మొబైల్‌లో ఇష్టారాజ్యంగా మెసేజ్‌లు పెట్టడం. ఇలాంటివి ఉన్నన్నాళ్ళు మనకి జాబ్ రావడం చాలా కష్టం. అందువల్ల అంటాను.... ముందు మన మైండ్ సెట్ మార్చుకోవాలి. సిస్టంని అర్థం చేసుకోవాలి. మనం కూడా సమాజంలో ఒకరం. మనం వేరు, సమాజం వేరు కాదు. తెల్లారి లేస్తే సమాజంలోనే బతకాలి. ఇచ్చిపుచ్చుకోవాలి. కనుక ఎవరినీ ఎక్కువ మాట్లాడవద్దు, ఎక్కువగా, అతిగా ప్రతిదానికి స్పందిస్తూ ఉంటే... జాబ్ రాదు మనం ఎన్నిబుక్స్ చదివినా. ఏం లాభం ముందు మన మానసిక స్థితి బాగుండాలి.

**ఈర్ష్య ద్వేషాలు :**

ఎవరో నేపాలీ షెర్పా! ఎవరెస్టు పర్వతం ఎక్కాడట. అంటాడు ఒకడు. ఆ! మనక్కూడా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తే మేము కూడా అధిరోహిస్తాం ఎవరెస్టు! అంటాడు మరొకడు. ఆ షెర్పా ఎవడో ఇతనికి తెలీదు. ఎవరెస్టు పర్వతానికి స్పెల్లింగ్ కూడా తెలియదు ఇతనికి. కానీ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తే ఎక్కుతాడట ఎవరెస్టు. అసలు ఈ ఇద్దరు బడుద్దాయిలకి తెలియదు 'ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించిన షేర్పాకి ఒక కాలు లేదు". అంటే మనం మన సమీపం వారిపై ఈర్ష్యా ద్వేషాలు ప్రకటిస్తుంటాం. ఇది సహజం.

బట్ తెలియని వారి విజయాలను కూడా ఈర్ష్యా ద్వేషాలతో తీసుకుంటే ఎలా? నేడు మనిషి ఎలా తయారయ్యి ఉన్నాడు...ప్రతి దానికి అతిగా ఊహించు కోవడం, తనను తాను ఎక్కువగా ఊహించుకోవడం వల్ల అహంకారం, ఇగో వచ్చి చేరడం వల్ల జీవితాంతం ఒంటరిగా బతకడం, చావుని కూడా ఫ్యాషన్‌గా మాట్లాడడం అలవాటయి పోయింది. రోడ్డుమీద నిలబడి ఏ చెరకు బండో, ఇడ్లీ లబండో, మిర్చిబజ్జీల బండో లేదా టీ బండో పెట్టుకొని రోజంతా ఒంటికాలిపై నిలబడి ఒక పావలా సంపాదిం చిన రోజున మనకి ఈర్ష్యా ద్వేషాలు పోతాయి. అప్పుడర్థం అవుతుంది ఒక రూపాయి సంపాదించడం ఎంత కష్టమో! రూపాయి, రూపాయి సంపాదించి ఒక శిఖరాన్ని అధిరోహించిన వారికి ఈర్ష్య ఉండదు, ద్వేషం ఉండదు. ఇగో ఉండదు. అతను ఎంత ఎదిగినా నేల పైనే ఉంటాడు. నలుగురికి ఉపయోగపడతాడు.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యే మీరు కూడా ఎట్టి పరిస్థితిలో ఈర్ష్య, ద్వేషాలు ఉండొద్దు. ఫలానా సుబ్బారావుకి జాబ్ వచ్చిందంటే మనస్ఫూర్తిగా అతనిని అభినందించాలి. ఎందుకంటే మనం కూడా రేపు జాబ్ కొడతాము కదా! మన మంచితనం తిరిగి మళ్ళీ మనలకి తిరిగి వస్తుంది.

నా చిన్ననాటి మిత్రుడున్నాడు. అతను నేను కలిసి ఇంటర్మీడియెట్ వరకు కలిసే చదువుకున్నాం. తన పేరు విష్ణు. తను ఇంటర్‌ని పూర్తిగా తెలుగులో చదివి, మంచి మార్కులు తెల్చుకొని, బాపట్ల ఆర్ట్స్ & సైన్స్ కాలేజీలో బి.ఎ. ఇంగ్లీష్ లిటరేచర్ తీసుకున్నాడు. ఆ రోజుల్లో అది సంచలనం. విష్ణు ఇంటర్‌లో మొత్తంగా తెలుగు మీడియం చదివి ఒక్కసారిగా బి.ఏ. ఇంగ్లీష్ లిటరేచర్‌లో జాయిన్ అవ్వడం మమ్మలను ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ ఈర్ష్యకి గురి చేయలేదు. పైపెచ్చు మా విష్ణుని స్ఫూర్తిగా తీసుకొని నేనూ ఈ రోజున ఈ స్థాయికి ఎదిగాను. మరొక మిత్రుడు రవీంద్ర పేరుపొందిన అడ్వకేట్ అయ్యాడు. మరొక మిత్రుడు శ్రీనివాసరెడ్డి సి.ఐ. హెూదాలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. ఇంకా మా సాంబశివరావు స్కూలు అసిస్టెంటుగా, మరొ కరు కోటేశ్వరరావు కోర్టులో సూపరింటెండెంట్‌గా ఉన్నారు. మరో మిత్రుడు గిరి కూడా స్కూలు అసిస్టెంట్‌గా ఉన్నారు.

ప్రస్తుతం విష్ణు డిగ్రీ లెక్చరర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్‌లో ఉన్నారు. మా విష్ణుని స్ఫూర్తిగా తీసుకొని మేమూ ఎదిగాము. మా విష్ణు నుండి మేము స్ఫూర్తి అనే కాన్సెప్ట్ తీసుకోవటం వల్ల ఈరోజు మేమందరము జీవితంలో స్థిరపడి ఉన్నాం. ఇందుకు మా విష్ణుకి కృతజ్ఞతలు. ఒక్క విష్ణు వల్ల మేము ఆరుగురం స్థిరపడ్డాము. కనుక ఈర్ష్యా ద్వేషాలు కాక స్ఫూర్తిగా, మాలాగా తీసుకోగలరేమో చూడండి. వీలయితే ఈ థియరీ వాడండబ్బా!

**క్రమశిక్షణ :**

అందరూ గాఢనిద్రలో ఉన్నపుడు ఇంకా తెలతెలవారనపుడు నీ మిత్రుడు లేచి కష్టపడి చదివాడు. కనుక ఈ రోజున ఆఫీసర్ అయ్యాడు. మొన్ననే ఏదో పుస్తకంలో చదివాను. తెల్లవారు జామున నాలుగు గంటలకి లేచిన వారు గొప్ప ఆఫీసర్లు అవుతారట. ఐదు గంటలకి నిద్ర లేచినవారు సబార్డినేట్స్ అవుతారట. ఆరుగంటలకి, ఏడు గంటలకి నిద్ర లేచిన వారు మంచి కార్మికులు అవుతారట.

కనుక మనం అనుకున్న దానిలో విజయం సాధించాలంటే చాలా మందిలాగా బారెడు పొద్దు నెత్తికెక్కిన తరువాత లేవకూడదు. తెల్లవారు జామున లేస్తే ప్రయోజనం మంచి ఆక్సిజన్‌తో పాటు, మనం కష్ట పడడానికి అందరికన్నా ఎక్కువ గంటలు లభిస్తాయి. దీనివల్ల అదనపు ప్రయోజనం తప్పక కలుగుతుంది. మనం పెద్దవాళ్ళం అయ్యాం. మంచి ఏది? చెడు ఏది అన్నది మనకు తెలుసును. ఏం చేస్తే ఎలా అవుతుంది అన్నది కూడా మనకు ముందే తెలుసు. కనుక మనసుని, శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ లక్ష్య సాధనా దిశగా సాగిపోవాలి. దేహమే దేవాలయం. మనసే గర్భగుడి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## విజేతలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యాన్ని సాధించండి...!



నా చిన్ననాటి మిత్రుడున్నాడు. తన పేరు విష్ణు. తను ఇంటర్‌ని పూర్తిగా తెలుగులో చదివి, మంచి మార్కులు తెల్చుకొని, బి.ఎ. ఇంగ్లీష్ లిటరేచర్ తీసుకున్నాడు. విష్ణు ఇంటర్‌లో మొత్తంగా తెలుగు మీడియం చదివి ఒక్కసారిగా బి.ఏ. ఇంగ్లీష్ లిటరేచర్‌లో జాయిన్ అవ్వడం మమ్మలను ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ ఈర్ష్యకి గురి చేయలేదు. పైపెచ్చు మా విష్ణుని స్ఫూర్తిగా తీసుకొని నేనూ ఈ రోజున ఈ స్థాయికి ఎదిగాను. ప్రస్తుతం విష్ణు డిగ్రీ లెక్చరర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్‌గా ఉన్నారు. మా విష్ణుని స్ఫూర్తిగా తీసుకొని మేమూ ఎదిగాము. మావిష్ణు నుండి మేముస్ఫూర్తి అనే కాన్సెప్ట్ తీసుకోవటం వల్ల ఈరోజు మేమందరము జీవితంలో స్థిరపడి ఉన్నాం. ఇందుకు మా విష్ణుకి కృతజ్ఞతలు. ఒక్క విష్ణు వల్ల మేము ఆరుగురం స్థిరపడ్డాము.

# GENERAL ENGLISH for All Competitive Exams

# TS SI of Police(Mains)Exam

**1. Match the Idioms in Column A with their meanings in Column B :**

A — B

a) move heaven and earth — i) failing to impress
b) damp squib — ii) talented person
c) all in all — iii) considering everything
d) eat humble pie — iv) to admit that you are wrong
v) try very hard.

1. a-iv, b-i, c-ii, d-iii 2. a-iv, b-i, c-v, d-ii
3. a-iv, b-iii, c-i, d-ii 4. a-v, b-i, c-iii, d-iv

**2. Which one of the following gives the correct meaning of the expression, 'Don't push your luck!"?**

1) It's a matter of chance you have no control over it.
2) We'll take whatever is available whether it's good or not.
3) Don't try too hard to get what you want and risk losing what you have achieved.
4) What someone wants to happen is unlikely to happen.

**3. Match the following idioms in List A with their meanings in List B**

A — B

a) get round — i) to meet an unpleasant situation.
b) in fits and starts — ii) strict
c) face the music — iii) irregularly
d) hard and fast — iv) persuade someone to do something
v) insincere

1. a-iv, b-i, c-ii, d-iii 2. a-iv, b-i, c-v, d-ii
3. a-iv, b-iii, c-i, d-ii 4. a-ii, b-iii, c-iv,d-v

**4. The words bow and bow in the following sentences are called .....................**

Bow means to bend at the waist or the front part of a boat.
Bow means a wapon, or a knot made for decoration on a dress, etc.,

1. Homonyms 2. Homographs
3. Homophones
4. Homonyms & Homophones

**5. Pick the correct meaning of the underlined expression in the following sentence : It's no use splitting hairs over the cause of the lapse.**

1. combing through tangled hair
2. arguing about petty matters.
3. trying to clean knots
4. raising major issues after the event.

***6. Fill in the blanks with the correct homophone :***

Fair - Fare Bare - Bear
Write - right Know - no

a) I do not ........... that ................. other person except the attender is available in the department today.
b) The teacher was happy that the student was able to ............ the ................ answer.
c) We enjoyed ourselves at the ................ because there was such a .................... of goodies to eat.
d) Bhaskar was able to fight the ............... with his ............... hands.

The correct answer is :

1. (a) - no, know; (b) - write, right;
(c) - fare, fair; (d) - bare, bear.
2. (a) - know, no; (b) - right, wright;
(c) - fair, fare; (d) - bare, bear.
3. (a) - know,no; (b) - write, right;
(c) - fair, fare; (d) - bear, bare.
4. (a) - no, know; (b) - right, write;
(c) - fare, fair; (d) - bear, bare.

**7. Which one of the following gives the correct meaning of the expression, "Hit the sack"?**

1. Work better or leave 2. Slow down
3. Go to sleep 4. Good luck.

**8. Fill in the blank with a suitable alternative to make it a meaningful sentence.**

"In the field of classical music, he still ................... supreme".

1. Reigns 2. Reins
3. Rains 4. Raigns

**9. Pick the correct meaning of the underlined expression in the following sentence :The manager, as usual, is blowing his own trumpet.**

1. Very good at musical instruments.
2. Sings very well 3. Praising himself.
4. Enjoys art and music.

**10.Fill in the blank with a suitable alternative to make it a meaningfull sentence.**

'Would you prefer to have an ................ seat or a window seat'?

1. isle 2. ill 3. aisle 4. aile

**11.Which one of the following takes the prefix 'sub-' to form a new word?**

1. scribe 2. geneous 3. diction 4. theism

**12.Which of the following is synonymous with the word 'genteel' in the sentence. "He lived in genteel poverty'?**

1. Pretentious 2. Boorish
3. Callous 4. Rugged

**13.A room where people can wait before entering a larger room, especially in an important public building is called ...**

1. Antyroom 2. Anteroom
3. Antiroom 4. Antroom

**14.Which of the following is the antonym of the underlined word in the sentence 'She showed increasing irritation at his attempt to vindicate her'?**

1. absolve 2. condone
3. convict 4. dismiss

**15.Which of the following is the correct one word substitute equivalent to the phrase.'That which cannot be satisfied'?**

1. Insatiable 2. Impeccable
3. Insoluble 4. Innocuous.

**16.Choose the correct option that conveys the same meaning of the underlined word in the following sentence : Sagacity increases with age.**

1. Sugar 2. admiration
3. wisdom 4. inanimate

**17.Choose the correct option that is opposite in meaning to the word underlined to fill in the blank in the sentence given below :These spurious documents can never substitute the .............. ones.**

1. fake 2. mysterious
3. genuine 4. fabricated

**18.Choose one-word substitute for the clause given below :**

"A person who enjoys high quality food and drink' is called ..............

1. pharmacist 2. influential
3. wild 4. epicure

**19.Choose one-word substitute for the clause given below :**

Concluding part of a literary work :

1. epitaph 2. epilogue
3. epicure 4. epidemic

**20.Which of the following is the correct one-word substitute equivalent to the phrase 'study of the origin of words'?**

1. Etymology 2. Semantics
3. Entomology 4. Lexicography

**ANSWERS**

1. 4 Move heaven and earth - Try very hard dump squib - getting failed in impressing all in all - Taking everything into consideration.
2. 3 Don't push your luck - Don't try very hard to get something by forgoing what has been achieved.
3. 3 Get round - Encouraging to do something in fits and starts - Irregularity face the music - facing an unpleasant situation.
4. 2 Homonyms - words with same spelling / pronounciation with different meanings.
Ex. can - verb form ; can - container.
Homographs : words with same spelling but with different pronounciations with different meanings.
Ex. : Well - we have a well in our house.
well - Are you well (Bow also)
Homophones - words with same pronounciation with different spellings and different meanings.
New : I have a new shirt.
Knew : They know the facts.
5. 2 Splitting hairs - making argument
6. 3 a) I don't know that no other person except the attender is available.
b) The teacher was happy that the student was able to write the right answer.
c) We enjoyed ourselves at the fair because there was such a fare of goodies to eat.
d) Bhaskar was able to fight the bear with his bare hands.
7. 3 "Hit the Sack" means "sleep".
8. 1 Reign - Ruling like Monarch
Rein - Rope used for horse
Raign - Record maker.
9. 3 'Blowing own trumpet' means 'self praise'.
10. 3. Isle : Small island
Aisle : Near way to walk
Aile : Wing
11 1 'Subscribe' means 'getting enlisted'.
12 1 Pretentious : Showing more than what one has
Boorish : Rough
Callous : Heartless/ unkind
Rugged:Rough, Genteel : Exaggerated
13. 2 Antyroom : Wrongly spelt word
Anterroom : Outer room
Antiroom : Wrongly spelt word
Antroom : Wrongly spelt word.
14. 3 Vindicate : liberate, making free
Absolve : releasing, Condone : Accept
Convict : Punish
So, antonym of vindicate is convict
15.1 Insatiable : Not satisfiable
Impeccable : of the highest standards
Insoluble : impossible to solve
Innocuous : Safe
So, one word substitute for 'that which cannot be satisfied' is 'insatiable'.
16. 3 Sagacity : Wisdom / knowledge
Admiration : Appreciation
Wisdom : Knowledge
Inanimate : Lifeless
So, synonym for sagacity is wisdom
17. 3 Spurious : False/ fake
Fake : False
Mysterious : Difficult to identify
Genuine : Reliable
Fabricated : Forged
So, antonym for spurious is genuine.
18. 4 Pharmacist : Pharmacy related
Epicure : A person who likes fine food.
So, one word substitute for "A person who enjoys high quality food and drikt' is 'epicure'.
19. 2 Epitaph : Writing on tomb
Epilogue : Speech at ending of book
Epicure : A person who likes fine food, Epidemic : Spreading disease
So, one word substitute for 'concluding part of literacy work is 'epilogue'.
20. 1 Etymology : Study of origin of words, Semanties:Logic related
Entomology : Study of insects,Lexicography : Compiling dictionary.
So, study of origin of the words is 'Etymology'.



J.M.Vasu
Lecturer, Hyderabad.




# విద్య, ఉద్యోగ సమాచారం

**యూజీసీ- నెట్ పరీక్షల తేదీలు**

నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్ 2023 (యూజీసీ- నెట్) పరీక్ష నిర్వహణ షెడ్యూల్‌ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి త్వరలో అడ్మిట్ కార్డులు విడుదల చేయనున్నట్లు యూజీసీ తెల్పింది. జనవరి 10న ఫలితాలు విడుదల చేస్తారు.

ఈ పరీక్ష జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు ఉపయోగపడుతుంది. కాగా మొత్తం 83 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. అన్ని సబ్జెక్టులకు నెట్ పరీక్ష కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలోనే జరుగుతుంది. రెండు సెషన్లుగా పరీక్ష ఉంటుంది. నెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1 పరీక్షలో 50 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున 100 మార్కులకు ఉంటుంది. పేపర్-2 పరీక్షలో 100 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ఒక్కో ప్రశ్నకు రెండు మార్కులు కేటాయిస్తారు. మొత్తం 200 మార్కులు కేటాయించారు. పరీక్షకు 3 గంటల సమయం కేటాయిస్తారు.

**ఏపీ ఎస్ఐ నియామక ప్రక్రియపై హైకోర్టు స్టే**

ఆంధ్రప్రదేశ్ ఎస్ఐ నోటిఫికేషన్ రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఎస్ఐ ఉద్యోగాల నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఎత్తు అంశంలో తమకు అన్యాయం జరిగిందని పలువురు అభ్యర్థులు పిటిషన్ వేశారు. గతంలో అర్హులైన తమను, ప్రస్తుతం అనర్హులుగా ఎలా ప్రకటించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాదనాలు విన్న కోర్టు గతంలో అర్హులైన వారు ప్రస్తుతం అనర్హులు ఎలా అవుతారని బోర్డును ప్రశ్నించింది. ఈ క్రమంలో నియామక ప్రక్రియను నిలుపుదల చేయాలని బాధితుల తరపు న్యాయవాది కోరారు. పిటిషనర్ వాదనలతో ఏకీభవించి న్యాయస్థానం ఎస్ఐ నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**వీఏహెచ్ఏ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

ఆంధ్రప్రదేశ్‌లో సచివాలయాలకు అనుబంధంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 1,896 గ్రామ పశుసంవర్ధక సహాయకులు (వీఏహెచ్ఏ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణ నవంబర్ 20వ తేదీ నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు కొనసాగనుంది. రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. రాత పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు డిసెంబర్ 27న విడుదల చేయనున్నారు. డిసెంబర్ 31వ తేదీన కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష నిర్వహిస్తారు. ఎంపికైన వారికి జనవరిలో నియామక పత్రాలు అందిస్తారు. నెలకు వేతనం రూ. 22,460 వరకు చెల్లిస్తారు. అయితే ఎంపికై తర్వాత మొదటి రెండేళ్లు ప్రొబేషన్ ఉంటుంది. ప్రొబేషన్




సమయంలో రూ. 15 వేల చొప్పున కన్సాలిడేషన్ పే చేస్తారు. ఆ తర్వాత నుంచి నెలకు రూ. 22,460 చొప్పున జీతం ఇస్తారు. అభ్యర్థులు 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. విద్యార్హతలు, ఇతర వివరాలు నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలుసుకోవచ్చు.

**జిల్లా వారీగా పోస్టుల వివరాలు..**

| | |
|---|---|
| అనంతపురం జిల్లాలో పోస్టులు | : 473 |
| చిత్తూరు జిల్లాలో పోస్టులు | : 100 |
| కర్నూలు జిల్లాలో పోస్టులు | : 252 |
| వైఎస్సార్ జిల్లాలో పోస్టులు | : 210 |
| నెల్లూరు జిల్లాలో పోస్టులు | : 143 |
| ప్రకాశం జిల్లాలో పోస్టులు | : 177 |
| గుంటూరు జిల్లాలో పోస్టులు | : 229 |
| కృష్ణా జిల్లాలో పోస్టులు | : 120 |
| పశ్చిమ గోదావరి జిల్లాలో పోస్టులు | : 102 |
| తూర్పు గోదావరి జిల్లాలో పోస్టులు | : 15 |
| విశాఖపట్నం జిల్లాలో పోస్టులు | : 28 |
| విజయనగరం జిల్లాలో పోస్టులు | : 13 |
| శ్రీకాకుళం జిల్లాలో పోస్టులు | : 34 |

**ఎయిమ్స్‌లో 3,036 నాన్ ఫ్యాకల్టీ ఉద్యోగాలు.**

దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ సంస్థల్లో 3,036 నాన్ ఫ్యాకల్టీ గ్రూప్ బి, సి పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కామన్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ ఫర్ ఎయిమ్స్ (సీఆర్ఈ- ఎయిమ్స్) ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్ 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టులను భర్తీ చేయనున్న ఎయిమ్స్ సంస్థలు ..**

ఎయిమ్స్ భటిండా, ఎయిమ్స్ బిలాస్‌పూర్, ఎయిమ్స్ దేవ్‌ఘర్, ఎయిమ్స్ గోరఖ్‌పూర్, ఎయిమ్స్ జోధ్‌పుర్, ఎయిమ్స్ కల్యాణి, ఎయిమ్స్ మంగళగిరి, ఎయిమ్స్ భోపాల్, ఎయిమ్స్ భువనేశ్వర్, ఎయిమ్స్ బీబీనగర్, ఎయిమ్స్ పట్నా, ఎయిమ్స్ రాయ్‌పూర్, ఎయిమ్స్ రాజ్‌కోట్, ఎయిమ్స్ రిషికేశ్, ఎయిమ్స్ విజయ్‌పూర్, ఎయిమ్స్ నాగ్‌పుర్, ఎయిమ్స్ రాయ్ బరేలీ, ఎయిమ్స్ న్యూఢిల్లీ.

**పోస్టుల వివరాలు..**

అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైటీషియన్, అసిస్టెంట్ ఇంజినీర్, హాస్పిటల్ అటెండెంట్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, జూనియర్ ఇంజినీర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ఫిజియోథెరపిస్ట్, జూనియర్ రిసెప్షన్ ఆఫీసర్, జూనియర్ వార్డెన్, అసిస్టెంట్ లాండ్రీ సూపర్‌వైజర్, అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్, ఆడియోలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్, బయో మెడికల్ ఇంజినీర్, క్యాషియర్, కోడింగ్ క్లర్క్, డార్క్ రూమ్ అసిస్టెంట్, హిందీ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్, లాండ్రీ మేనేజర్, లాండ్రీ సూపర్‌వైజర్, లీగల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, డెంటల్ హైజీనిస్ట్, డైటీషియన్, డ్రైవర్, ఎలక్ట్రీషియన్, ఫైర్ టెక్నీషియన్, గ్యాస్/ పంప్ మెకానిక్, హెల్త్ ఎడ్యుకేటర్ తదితర పోస్టులు భర్తీ చేస్తారు.

**ఏపీలో 480 సీనియర్ రెసిడెంట్ పోస్టులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఏపీ డీఎంఈ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలు.. విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందులలో మొత్తం 21 స్పెషాలిటీల్లో మొత్తం 480 సీనియర్ రెసిడెంట్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నియామక ప్రకటన వెలువరించింది. మెడికల్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఏయే స్పెషలైజేషన్లో ఖాళీలున్నాయి..**

అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, డీవీఎల్, సైకియాట్రీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఓటోరినో లారింగాలజీ, ఆప్తల్మాలజీ, ఓబీజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, రెస్పిరేటరీ మెడిసిన్, అనెస్తీషియాలజీ, రేడియోడయాగ్నోసిస్, ఎమర్జెన్సీ మెడిసిన్.. స్పెషలైజేషన్‌లో ఖాళీలున్నాయి.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత స్పెషలైజేషన్‌లో మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ అంటే ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీలో ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తు దారుల వయోపరిమితి 44 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ఓసీ అభ్యర్థులు రూ. 500, బీసీ/ ఈడబ్ల్యూఎస్/ ఎస్సీ / ఎస్టీ అభ్యర్థులకు రూ. 250 చెల్లించాలి. పోస్టు గ్రాడ్యుయేషన్ ఫైనల్ ఎగ్జామ్ మెరిట్, ఇంటర్వ్యూ రూల్‌ఆఫ్ రిజర్వేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. వాక్-ఇన్ ఇంటర్వ్యూ కింది అడ్రస్‌లో నవంబర్ 23, 2023వ తేదీన ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ. 70,000 చొప్పున జీతంగా చెల్లిస్తారు. ఎంపికైన అభ్యర్థులు ఏడాది కాలం పాటు పని చేయాల్సి ఉంటుంది.

**ఇంటర్వ్యూ అడ్రస్..**

డీఎంఈ కార్యాలయం, పాత జీజీహెచ్ క్యాంపస్, హనుమాన్‌పేట, విజయవాడ.

**ఉస్మానియాలో ఉచిత సివిల్ సర్వీస్ కోచింగ్**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన సివిల్ సర్వీస్ అకాడమీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉస్మానియా వర్సిటీ పరిధిలో పీజీ, పీహెచ్‌డీ చదువుతున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తి కలిగిన వారు డిసెంబర్ 2, 2032వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని ఉస్మానియా యూనివర్సిటీ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

ఉచిత యూపీఎస్సీ సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్) కోచింగ్‌కు ఓయూ పీహెచ్‌డీ విద్యార్థులు, క్యాంపస్ కాలేజీలతో పాటు సికింద్రాబాద్, సైఫాబాద్ పీజీ కాలేజీలు, నిజాం కాలేజీల్లో చదువుతున్న పీజీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. యూనివర్సిటీలోని సివిల్ సర్వీస్ అకాడమీలో మొత్తం 100 సీట్లు ఉంటాయి. ఎంపికైన వారికి నాలుగున్నర నెలలపాటు ఇచిత శిక్షణ ఇస్తారు. డిగ్రీ మార్కులు, పీజీ ఎంట్రన్స్‌లో సాధించిన ర్యాంకు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఆసక్తి కలిగిన వారు ఓయూ అధికారిక వెబ్‌సైట్‌లో సూచించిన దరఖాస్తును పూర్తిచేసి, సంబంధిత ధ్రువపత్రాల నకళ్లను ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ కార్యాలయంలో అందజేయాలి. ఆఫ్‌లైన్ దరఖాస్తులు డిసెంబర్ 2, 2023వ తేదీలోపు దరఖాస్తు చేయాలి. పూర్తి వివరాలు 8331041332 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చు.

## ఎస్‌బీఐ క్లర్క్ రిక్రూట్‌మెంట్ 2023

దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 8773 క్లర్క్ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి. ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 17 నుంచి ప్రారంభమయింది. అభ్యర్థులు డిసెంబర్ 7 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులకు అప్లయ్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్/ తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి. డిగ్రీ ఫైనల్/ చివరి సెమిస్టర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయసు 20 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడీబ్ల్యూడీ(జనరల్/ ఈడబ్ల్యూఎస్) అభ్యర్థులకు పదేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఆన్‌లైన్ టెస్ట్ (ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్), స్థానిక భాష పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు పూర్తి వివరాలను https://sbi.co.in/web/careers వెబ్‌సైట్‌లో చూడొచ్చు.



మొత్తం క్లర్క్ పోస్టులు - 8773

**విద్యార్థత :** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఫైనలియర్ విద్యార్థులు కూడా అర్హులే.

**వయసు:** అభ్యర్థుల వయసు 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్ (ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్), స్థానిక భాష పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేపడతారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి.

దరఖాస్తులు ప్రారంభతేదీ: నవంబర్ 17, 2023

దరఖాస్తులకు చివరితేదీ : డిసెంబర్ 7, 2023

పూర్తి వివరాలకు వెబ్‌సైట్:

https:// sbi.co.in/web/careers

**IOB బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగాలు.**

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నోటిఫికేషన్ ద్వారా 66 స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. పూర్తి వివరాలకు https:// www.iob.in / Careers వెబ్‌సైట్ చూడొచ్చు.

**ముఖ్య సమచారం :**

విద్యార్హతలు: దరఖాస్తు చేసుకోవాలనుకున్న అభ్యర్థులకు లా, బీఈ/బీటెక్/ఎంటెక్, బీఆర్క్, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. సీఏ/ఎంసీఏ/ఎమ్మెస్సీ/ఎంబీఏ/పీజీడీబీఎం, సీబీసీఏ/సీఏ ఉత్తీర్ణత ఉండాలి.

**అనుభవం:** సంబంధిత విభాగాల్లో కొంత కాలం పాటు పనిచేసిన అనుభవం తప్పనిసరి. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా పనిచేయాల్సి ఉంటుంది.

**వేతనం:** పోస్టులను బట్టి కనిష్ఠంగా రూ. 48,000 నుంచి గరిష్ఠంగా రూ. 89,000 వరకు వేతనం ఉంటుంది. ఉద్యోగంలో చేరిన రోజు నుంచి రెండేళ్ల పాటు ప్రొబేషన్ ఉంటుంది.

**వయో పరిమితి:** అభ్యర్థుల వయస్సు 25-40 ఏళ్ల లోపు ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయ వర్గాల వారికి వయో సడలింపు ఉంది.

**దరఖాస్తుఫీజు:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు కేవలం ఇంటిమేషన్ ఛార్జీల కింద రూ. 175లు. ఇతరులు (ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ కలిపి) రూ. 850లు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్:

https:// www.iob.in/Careers.

# ఇండియన్ పాలిటీ

## APPSC, TSPSC
గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

# కేంద్ర ఎన్నికల కమిషన్




**కేంద్ర ఎన్నికల కమిషన్**

- అధికరణ 324 : కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు, విధులు, బాధ్యతలు.
- ప్రజాస్వామ్య ప్రభుత్వాల కోసం ఎన్నికలు జరపడానికి ఏర్పాటు చేసిన రాజ్యాంగబద్ధ సంస్థ.
- సిఇసికి ప్రధాన అధికారితో పాటు ఇతర అధికారులని రాష్ట్రపతి నియమిస్తారు.
- పార్లమెంట్ దీనికి సంబంధించిన చట్టాలు చేస్తుంది.
- రాష్ట్ర యస్.ఇ.సి. అధికారులని తొలగించేటపుడు రాష్ట్రపతి సిఇసిని సంప్రదించాలి.
- యస్.ఇ.సి.లకి గవర్నర్ కోరితే అధికారులని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తాడు.

**అధికరణ 325 :**

- ఏ వ్యక్తికి ఓటు హక్కుని నిరాకరింపరాదు. (కులం, మతం, ప్రాంతం, జన్మస్థల, ఇతర కారణాల చేత)
- ఎన్నికలకి పార్లమెంటు, అసెంబ్లీలకీ ఒకే జాబితా.

**అధికరణ 326 :**

- ఎమ్.ఎల్.ఏ., ఎమ్.పి. ఎన్నికలకి సార్వత్రిక వయోజన ఓటుహక్కు పై నిర్వహించాలి.
- ప్రస్తుతం 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవచ్చు.
- 1950–1988 వరకు 21 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి. 61వ సవరణ ద్వారా 21 సం.ల నుండి 18సం.లకి తగ్గించారు, రాజీవ్ గాంధీ)
- ఓటు హక్కుని మతి స్థిమితం లేనివారికి, జైళ్ళలో ఉన్నవారికి, చట్టాల సభలకి సంబంధించిన ఇతర కారణాల వల్ల నిరాకరింపవచ్చు.

**అధికరణ 327 :**

- దేశంలో ఎన్నికల చట్టాలని పార్లమెంట్ రూపొందిస్తుంది.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ఎమ్.పి., ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సి. ఎలక్షన్స్ వారికి
- రాష్ట్రాలకి ఎమ్.ఎల్.ఏ, ఎమ్.ఎల్.సి. వరకి. క్రింది సంస్థల ఎన్నికలని రాష్ట్రశాసనసభలు చేసుకుంటాయి.

**అధికరణ 328 :**

- ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సి ఎన్నికల చట్టాలని పార్లమెంటు రూపొందించని యెడల ఆ రాష్ట్ర అసెంబ్లీలు రూపొందించుకోవచ్చు.

**అధికరణ 329 :**

- ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక న్యాయస్థానాలు జోక్యం చేసుకోరాదు. నియోజకవర్గాల ఏర్పాటు, సీట్ల రిజర్వేషన్స్ గురించి న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.
- 1950లో సి.ఇ.సి. ఏక సభ్య కమిషన్‌గా ఉండేది.
- 1989లో రాజీవ్‌గాంధీ కాలంలో త్రిసభ్య కమిషన్ గా మార్చారు.
- 1990లో వి.పి.సింగ్ కాలంలో ఏకసభ్య కమిషన్‌గా మార్చారు.
- 1993లో పి.వి.నరసింహారావు కాలంలో మళ్ళీ త్రిసభ్య కమిషన్‌గా మార్చారు.
- త్రిసభ్య కమిషన్‌ని అప్పటి సి.ఇ.సి. టి.ఎన్.శేషన్ సుప్రీంలో సవాల్ చేస్తే 1995లో దీనిని సుప్రీం సమర్థించింది. త్రిసభ్య కమిషన్‌కి ఛైర్మన్‌గా ప్రధానాధికారి సిఇసి వ్యవహరిస్తాడని తెలిపింది. మెజారిటీ నిర్ణయం చెల్లుతుంది.

**పదవీకాలం :**

- వీరియొక్క పదవీకాలం 6 సం.లు. (లేదా 65 సం. వయస్సు నిండేవరకు... ఏది ముందైతే అది)
- మధ్యలో అసమర్థత, దుర్ప్రవర్తన కారణాల చేత తొలగించవచ్చు.
- 2/3 మెజారిటీతో పార్లమెంట్ (వ్యవహరించి) తొలగిస్తుంది.
- సి.ఇ.సి. సూచనల ప్రకారం ఇద్దరు సభ్యులని, రాష్ట్రాలలోని ఇ.సి. అధికారులని రాష్ట్రపతి తొలగిస్తారు (క్యాబినెట్ సలహాతో)

**అర్హతలు :**

- లా కమిషన్‌లో పనిచేసి ఉండాలి.
- సీనియర్ ఐఏఎస్‌గా పనిచేసి ఉండాలి.
- ప్రస్తుత ఎన్నికల విధానంని ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ పద్ధతి, సాధారణ మెజారిటీ పద్ధతి, సాపేక్ష మెజారిటీ పద్ధతి, విన్నర్స్ టేక్ ఆల్ పద్ధతి అని అంటారు.
- దీనిని బ్రిటన్ నుండి గ్రహించాం.
- జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 (ఎన్నికల సంఘం పని ప్రారంభ తేది)
- మొదటి సి.ఇ.సి. సుకుమార్ సేన్
- ఎక్కువకాలం సి.ఇ.సి.గా పని చేసినది – కెవికె సుందరం
- తక్కువకాలం సి.ఇ.సి.గా పని చేసినది – నాగేంద్ర సింగ్
- తాత్కాలిక సిఇసిగా చేసిన ఏకైక మహిళ వి.యస్. రమాదేవి.
- ప్రస్తుత సిఇసి – రాజీవ్ కుమార్
- ఓటర్ కార్డ్ ప్రవేశపెట్టిన సిఇసి – టిఎన్. శేషన్
- ఎన్నికల సంస్కరణలు ప్రవేశపెట్టిన సిఇసి టి.ఎన్. శేషన్
- జాతీయ ఇ.సి.లో 1 ప్రధానాధికారి, 2 అధికారులు, 12 కార్యదర్శులు
- రాష్ట్ర స్థాయిలో సిఇసి అధికారులను నియమించుకుంటుంది.
- జిల్లాస్థాయి రిటర్నింగ్ అధికారి కలెక్టర్
- నియోజక వర్గ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఆర్.ఓ.గా పనిచేస్తారు.
- జోనల్ స్థాయిలో ఎమ్.డి.ఓ., ఎమ్.ఆర్.ఓ.
- పోలింగ్ స్టేషన్ లో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పి.ఓ.), ఏ.పి.ఓ., ఓపిఓ (బిఎల్‌ఓ) ఉంటారు.

**ఎన్నికల కమిషన్ ముఖ్యవిధులు :**

- నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ
- ఓటర్స్ లిస్ట్ తయారీ
- రాజ్యాంగబద్ద ఎన్నికలనిర్వహణ (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ఎమ్.పి., ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్‌సి)
- సాధారణ, మధ్యంతర, ఉప, ముందస్తు ఎన్నికల నిర్వహణ
- ఎన్నికల షెడ్యూల్‌ని తయారు చేయడం.
- రాజకీయ పార్టీలకు గుర్తింపు
- పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం
- ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ముగిసేవరకు ఇ.సి.కి న్యాయాధికారాలు ఉంటాయి.

**భారత ఎన్నికల సంఘం అధికారాలు**

- పార్లమెంటు డీలిమిటేషన్ కమిషన్ చట్టం ఆధారంగా దేశవ్యాప్తంగా ఎన్నికల నియోజకవర్గాల ప్రాదేశిక ప్రాంతాలను నిర్ణయించడం.
- ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడం, కాలాను గుణంగా సవరించడం మరియు అర్హులైన ఓటర్లందరినీ నమోదు చేయడం.
- ఎన్నికల షెడ్యూల్ ,తేదీలను తెలియ జేయడం నామినేషన్ పత్రాలను పరిశీలించడం.
- వివిధ రాజకీయ పార్టీలకు గుర్తింపు, ఎన్నికల గుర్తులను కేటాయించడం.
- రాజకీయ పార్టీలకు గుర్తింపు ఇవ్వడం, పార్టీలకు ఎన్నికల చిహ్నాలను కేటాయించడం వంటి వివాదాలను పరిష్కరించేందుకు కోర్టుగా వ్యవహరిస్తోంది.
- ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివాదాలు విచారించేందుకు అధికారులను నియమిస్తుంది.
- ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు అనుసరించాల్సిన ప్రవర్తనా నియమావళిని నిర్ణయించడం.
- ఎన్నికల సమయంలో టీవీ, రేడియో వంటి వివిధ మాధ్యమాల్లో అన్ని రాజకీయ పార్టీల విధానాలను ప్రచారం చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడం.
- ఎంపీలపై అనర్హత వేటుకు సంబంధించిన అంశాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.
- ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించిన అంశాలపై గవర్నర్‌కు సలహా ఇవ్వారు.
- బూత్ క్యాప్చరింగ్, రిగ్గింగ్, హింస మరియు ఇతర అక్రమాలకు పాల్పడితే ఎన్నికలను రద్దు చేయడం.
- ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకాలకు గవర్నర్ లేదా రాష్ట్రపతిని అభ్యర్థించడం.
- స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు దేశవ్యాప్తంగా ఎన్నికల యంత్రాంగాన్ని పర్యవేక్షిస్తుంది.
- 1 సంవత్సరం తర్వాత ఎమర్జెన్సీ కాలాన్ని పొడిగించేందుకు, రాష్ట్రపతి పాలనలో ఉన్న రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించవచ్చా అనే దానిపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.
- రాజకీయ పార్టీలను నమోదు చేయడం మరియు వాటికి జాతీయ లేదా రాష్ట్ర పార్టీల హోదాను మంజూరు చేయడం (వాటి పోల్ పనితీరును బట్టి నియమాలకు అనుగుణంగా).

**భారత్‌లో వచ్చిన ఎన్నికల సంస్కరణలకి సంబంధించిన ముఖ్యమైన సంఘటనలు :**

1. 1988లో 61వ సవరణ ద్వారా 21సం. ల నుండి 18 సం.లకి వయోపరిమితిని తగ్గించారు. (వి.ఎమ్. థాకుండే కమిటీ సూచన 1974)
2. 1985లో 52వ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం.
3. 1962 వరకు ద్విసభ నియోజక వర్గాలుండేవి. (1 రిజర్వ్‌డ్, 1 జనరల్)
4. 1996లో ప్రజాప్రాతినిధ్య చట్టం
5. ఒక అభ్యర్థి 2 చోట్ల కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు.
6. ఎన్నికల్లో వ్యయ పరిమితి విధించడం. 2010 నుండి ఎమ్.పి. 25,000, ఎమ్.ఎల్.ఏ. 10,000 (యస్.సి., యస్‌టి సగంసగం)
7. ఎన్నికల్లో ప్రచార సమయాన్ని 21 రోజుల నుండి 14 రోజులకి తగ్గించారు.
8. ఎన్నికల్లో పోటీ చేసేటపుడు (పోల్ అబ్జర్వర్) ఎన్నికల పరిశీలకుర్ని నియమించడం.
9. అఫిడవిట్ సమర్పించడం – 2002 అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ ఇన్‌ఇండియా వర్సెస్ యుఓఐ
10. 2003 నుండి ప్రాక్సీ వోటింగ్ (ఒకరి బదులుగా ఒకరు ఓటు వేయడం (రాలేనివారికోసం)
11. కంఫెనియన్ ఓటింగ్ (వెంట వచ్చిన వారిచే ఓటు వేయించడం) అంధులు, పక్షవాతంవచ్చిన వారు, ఓటు వేయలేనివారు.
12. ఇ.వి.ఎమ్. మిషన్స్ – దినేష్ భూస్వామి కమిటీ
13. నోటా ఆప్షన్
14. 1996 చట్టం – 2 సం.ల కంటే ఎక్కువ జైలు శిక్ష పడితే పోటీకి అనర్హులు.
15. ఎన్నికల ఖర్చు ఎన్నికలు పూర్తయిన 15రోజుల్లోగా సమర్పించాలి.
16. ఎన్నికల ప్రాంతంలో మద్యపానము నిషేధం – 6 నెలలు జైలుశిక్ష, రూ.2,000లు జరిమానా(2 కూడా)

- ● ఓటు సిరా కర్ణాటక లోని మైసూరులో తయారవుతుంది.

**రాజకీయ పార్టీలు**

జాతీయ పార్టీగా గుర్తింపు కలిగిన పార్టీలు – 6

**జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే..**

1. లోక్‌సభ ఎన్నికల్లో పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లు రావాలి. లేదా
2. 4రాష్ట్రాల్లో ప్రాంతీయపార్టీగా గుర్తింపుఉండాలి. లేదా
3. లోక్‌సభ మొత్తం స్థానాల్లో (545) కనీసం 2% సీట్లు అనగా 11 స్థానాలు లేదా
4. 3 రాష్ట్రాల్లో 20% లోక్‌సభ స్థానాలకి పోటీ చేసి 25% సీట్లని గెలవాలి.

**ప్రాంతీయ పార్టీలు : ప్రస్తుతం 56కలవు.**

- మొదటి ప్రాంతీయ పార్టీ డిఎమ్‌కె తమిళనాడు.
- **ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే**

1. శాసనసభ ఎన్నికల్లో పోలై చెల్లిన ఓట్లలో 1/6 ఓట్లు పొందాలి. లేదా
2. ప్రతి 25 లోక్‌సభ స్థానాలకి ఒక స్థానాన్ని గెలవాలి. లేదా
3. కనీసం3% ఓట్లు గాని, 3% శాసనసభ స్థానాలు గానీ గెలవాలి. లేదా
4. 20%లోక్‌సభ స్థానాలకి పోటీ చేసి 25% ఓట్లని గెలవాలి. లేదా
5. 2%ఓట్లని 2సీట్లని గెలవాలి.



Dr. P.Harish,
Director
Perfect Academy,
Hyderabad

# APPSC, SSC, RRB BANK EXAMS REASONING

**1. If it is possible to make only one meaningful word with the first, the third, the fifth and the eighth letters of the word ORGANISE, which of the following will be the third letter of that word? If more than one such words can be formed, give 'Y' as the answer and if no such word can be formed, give 'X' as the answer.**
1. G 2. N 3. O
4. Y 5. X

**2. 'Woman' is related to 'child' in the same way as 'cow' is related to .....**
1. Bullock 2. Milk
3. Shed 4. Calf
5. None of these

**3. In a certain code TIRE is written as 5972 and READ is written as 7283. How is DIET written in that code?**
1. 3975 2. 3825
3. 3295 4. 3925
5. None of these

**4. In a certain code EMPTY is written as NFOZU. How is KITES written in that code?**
1. JLSTF 2. JLUTF
3. FTSLJ 4. HJURD
5. None of these

**5. 'Kilogram' is related to 'Gram' in the same way as 'Butterfly' is related to ......**
1. Decagram 2. Catterpiller
3. Mulbary 4. Milligram
5. None of these

**6. 'Fruit' is related to 'Flower' in the same way as 'Gram' is related to ................**
1. Seed 2. Bud
3. Pollen 4. Branch
5. None of these

**7. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?**
1. Bat 2. Whale
3. Dog 4. Fish
5. Cat

**8. In a certain code GOAL is written as BPMH and MIND is written as OJEN. How is SOAR written in that code?**
1. BPTS 2. STBP
3. BPST 4. PBST
5. None of these

**9. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?**
1. MP 2. RU 3. JG
4. FI 5. KN

**10. How many such letters are there in the word BREAKING each of which is as far away from the begining of the word as when the letters are rearranged in alphabetical order?**
1. None 2. One
3. Two 4. Three
5. More than three

**11. How many such pairs of letters are there in the word COMPLEX each of which has many letters between them in the word as in the English alphabet?**
1. None 2. One
3. Two 4. Three
5. More than three

**12. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?**
1. Apple 2. Banana
3. Orange 4. Litchi
5. Cabbage

**13. How many such digits are there in the number 523186, the position of each of which will remain unchanged after the digits are rearranged in ascending order within the number?**
1. None 2. One
3. Two 4. Three
5. None of these

**14. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?**
1. 81 2. 36 3. 64
4. 49 5. 27

**15. BF is related to DH in the same way as HK is related to ....**
1. JM 2. KN 3. LK
4. KO 5. None of these

***Directions (16-20) :*** *In each question below are three statements followed by two conclusions numbered I and II. You have to take the three given statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the given conclusions logically follows from the three statements disregarding commonly known facts. Then decide which of the answers (1), (2), (3), (4) and (5) is correct answer.*

***Give answer (1)*** *if only conclusion I follows.*
***Give answer (2)*** *if only conclusion II follows.*
***Give answer (3)*** *if either conclusion I or II follows.*
***Give answer (4)*** *if neither conclusion I nor II follows.*
***Give answer (5)*** *if both the conclusions I and II follow.*

**16. Statements :**
All buses are windows.
All windows are cars.
All cars are trucks.
**Conclusions :**
I. Some trucks are windows.
II. Some cars are buses.

**17. Statements :**
Some trees are roots.
Some roots are flowers.
Some flowers are branches.
**Conclusions :**
I. Some branches are roots.
II. No root is branch.

**18. Statements :**
Some chairs are gates.
All gates are baskets.
No basket is cycle
**Conclusions :**
I. Some cycles are gates.
II. Some baskets are chairs.

**19. Statements :**
Some stores are platforms.
All platforms are rails.
Some rails are coaches.
**Conclusions :**
I. Some coaches are stores.
II. Some coaches are platforms.

**20. Statements :**
All chairs are desks.
Some desks are walls.
All walls are tables.
**Conclusions :**
I. Some tables are desks.
II. Some tables are chairs.

***Directions (21-25) :*** *Each of the questions below consists of a question and two statements numbered I and II are given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and....*

***Give answer (1)*** *if the data in Statement I alone are sufficient to answer the question, while the data in Statement II alone are not sufficient to answer the question.*

***Give answer (2)*** *if the data in Statement II alone are sufficient to answer the question, while the data in Statement I alone are not sufficient to answer the question.*

***Give answer (3)*** *if the data in Statement I alone or in Statement II alone are sufficient to answer the question.*

***Give answer (4)*** *if the data in both the Statement I and II are not sufficient to answer the question.*

***Give answer (5)*** *if the data in both the Statements I and II together are necessary to answer the question.*

**21. What is Samir's rank from top in a class of 40 students?**
I. Samir is six ranks below Mohan who is 22nd from below.
II. Samir is five ranks above Keshav who is 30th from top.

**22. Who among M, D, P, J and T is the shortest?**
I. M and J are taller than P and T.
II. D is shorter than M but taller than P.

**23. How is 'nice' written in a code language?**
I. 'nice boy' is written as 'ho na' in that code language.
II. 'beautiful little boy' is written as 'na ta pa' in that code language.

**24. R is in which direction of W?**
I. R is to the North of M which is to the West of W.
II. R is to the West of J which is to the South of N.

**25. What is T's position from the right end of a row of boys facing North?**
I. P is eighteenth from the left end of the row.
II. Q is sixteenth from the right end and there are two boys between Q and T.

***Directions (26-30) :*** *Study the following arrangement carefully and answer the questions given below :*

*G B 5 E M 7 R 4 A D 2 N*
*6 T U W 3 1 H F 8 I J V Z*

**26. Which of the following is as far away towards right of M as N is towards left of F ?**
1. T 2. U 3. 6
4. 2 5. None of these

**27. Which of the following is the fourth to the right of the twelth from the right end of the above arrangement?**
1. 1 2. D 3. 4
4. W 5. None of these

**28. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?**
1. BEM 2. TW1
3. 5M7 4. H8I
5. 74A

**29. How many such vowels are there in the above arrangement each of which is immediately followed by a number?**
1. None 2. One
3. Two 4. Three
5. Four

**30. How many such numbers are there in the above arrangement each of which is immediately preceded by a consonant and also immediately followed by a consonant?**
1. None 2. One
3. Two 4. Three
5. More than three

***Directions (31-35) :*** *Study the following information carefully and answer the questions given below :*

*A, B, C, D, E, F and G are sitting around a circle facing at the centre. D is to the immediate right of F and third to the left of A. C is third to the left of B who is not an immediate neighbour of A or F. E is not an immediate neighbour of C.*

**31. Who are the immediate neighbours of A?**
1. EC 2. EB 3. EG
4. BG 5. None of these

**32. What is E's position with respect to D?**
1. Second to the left
2. Third to the right
3. Third to the left
4. Cannot be determind
5. None of these

**33. Who is to the immediate right of C?**
1. F 2. G 3. D
4. Data inadequate
5. None of these

**34. Who is second to the right of B?**
1. E 2. A 3. F
4. Data inadequate 5. None of these

**35. What is G's position with respect to D?**
1. Second to the right 2. Third to the right
3. Second to the left
4. Third to the left 5. None of these

## ANSWERS

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1.2 | 2.4 | 3.4 | 4.1 | 5.4 | 6.2 | 7.4 |
| 8.3 | 9.3 | 10.3 | 11.2 | 12.5 | 13.3 | 14.5 |
| 15.1 | 16.5 | 17.3 | 18.2 | 19.4 | 20.1 | 21.3 |
| 22.4 | 23.5 | 24.1 | 25.4 | 26.3 | 27.1 | 28.2 |
| 29.1 | 30.4 | 31.3 | 32.5 | 33.1 | 34.2 | 35.4 |

APPSC, TSPSC
UPSC(Civils)
Exams Special

# INDIAN SOCIETY

## Religion in India




**Religious Composition**

Religion in India is characterized by a diversity of religious beliefs and practices. Indian subcontinent is the birthplace of some of the world's major religions; namely Hinduism, Buddhism, Jainism and Sikhism. Throughout India's history, religion has been an important part of the country's culture. Religious diversity and religious tolerance are both established in the country by the law and custom; the Constitution of India has declared the right to freedom of religion to be a fundamental right.

The changing religious profile of Indian population has had a strong impact on the recent history of India, and it continues to be amongst the major determinants of strife on the Indian subcontinent. Fortunately, unlike the caste and community affiliations, the religious affiliations of the people of India have always been recorded in the census operations. Therefore, it is possible to obtain a fairly rigorous picture of the changes in the relative populations of different religions for the period covered by the census operations.

**Religious Composition of India in 1881: Historical Background**

At the time of the first detailed census in 1881, the adherents of religions of native Indian origin constituted about 79 percent of the population, of which 95 percent were Hindus. Of the remaining about 21 percent of the population, that followed religions of alien origin, as many as 96 percent were Muslims. This religious heterogeneity of the Indian population and its division into mainly the Hindus and the Muslims was a demographic reflection of relatively recent events in Indian history. Up to abou 1200 AD, India showed remarkable religious and civilisational homogeneity.

Notwithstanding the great geographical expanse of India and the linguistic and cultural specificities of people living in differen regions, there prevailed an almost timeless consensus on fundamental civilisational principles. These basic principles of India, which found diverse expressions in sophisticated philosophical discourse a well as in lay beliefs and practices, are collectively known by the name of sanatana dharma, the timeless discipline that forms the core of all religious doctrines of Indian origin.

All those who entered India from outside soon accepted these basic civilisational principles Starting from seventh century AD, India faced a new external incursion, this time by the adherents of Islam. Islamic naval and land expeditions began exploratory incursions on Indian borders from as early as 636 AD. But Islam could obtain a foothold in India only in 713 AD, with the victory over Sind. India successfully resisted further spread of Islam into Indian territories for the next three centuries. From the beginning of eleventh century AD, India began facing Islamic invaders of Turkish origin.

Mahmood Gazhni invaded India several times from 1000 to 1026 AD and annexed Punjab to his empire. The Ghur successors to the Ghazni Empire were finally able to extend Islamic conquest into the heart of India after defeating the valorous Prithvi Raj Chauhan in 1192. Islamic rulers, even those who were relatively tolerant of the Indian beliefs and practices and did not attempt to forcibly propagate Islam, were committed to retaining a distinct Islamic identity and presence within the larger and otherwise homogenous civilisation of India.

Unlike all those who came into India before them, the Islamic rulers, consciously and perhaps conscientiously, resisted acculturation into the timeless civilisational and religious milieu of India. This thus became the first source of heterogeneity in India, dividing the Indian population mainly into two distinct religious communities, Hindus and Muslims, as reflected in the 1881 census. In time, this demographic heterogeneity led to the Partition of the country into Indian Union and two separate Islamic enclaves.

However, after more than five centuries of Islamic rule and at the pinnacle of Mughal domination during the first half of the seventeenth century, the proportion of Muslims in the population of India had reached no more than one sixth Peninsular India, consisting of the southern Malayalam, Kannada, Tamil and Telugu regions, had largely escaped Islamic domination. Islamic incursions into this part of India in the early fourteenth century led to a powerful consolidation under the mighty Vijayanagara Empire that was emphatically committed to the defence of sanatana dharma. From about the middleof the seventeenth century, people all over India, under several charismatic leaders, began to rise in revolt against the Mughal rule in almost all parts of India. The Marathas under SamarthaRamdas and his great disciple Shivaji, the Jats under Gokula, and the Sikhs under Guru Gobind Singh, created powerful military organisations that shook the Mughal Empire. By the end of the century, the Empire had more or less collapsed, and indigenous rulers were in the process of establishing themselves everywhere in India. However, before this Indian resurgence could be fully consolidated, the British entered the scene, and the restoration of Indian rule was thus delayed by another couple of centuries.

The British were perhaps even more contemptuous of the fundamental civilisational and religious principles of India than the Turko-Afghans and Mughals. They, through their patronage and propagationof Christianity, introduced another source of religious heterogeneity in India.

But more than the spread of Christianity, the British contributed to the increase of heterogeneity by systematically negating and suppressing the civilisational homogeneity of India. Thus, even though the growth of Christianity in India during the British rule was less than spectacular, the share of adherents of indigenous religions began to decline precipitously during this period. This decline has not been arrested yet.

Islam and Christianity are the only heterogeneous faiths present in India. Besides them, there is a sprinkling of Jews and Parsis in the Indian population. They came at different times to escape persecution in their homelands, and established small communities that remained secure for centuries in the generally tolerant milieu of India. As is well known, the Parsi religion was completely annihilated in its land of origin with the rise of Islam, the adherents of the faith could survive only in India. Jews acknowledge that while they were being persecuted in every part of the world, their small community in India never had to face any disability.

In 1881, after about a century of British rule, Christians were just beginning to make their presence felt in India and constituted about 0.7 percent of the population. In the period following 1881, rise in the proportion of Muslims and Christians becomes a continuous phenomenon.

**Religious Composition in 2011**

The Census commission of India has released the data on August 27, 2015, for religious demography as per the 2011 census. The report shows that the share of Hindu population has decreased by 0.7% from 80.5% in 2001 to 79.8% in 2011. During the same duration, the share of Muslim population has increased by 0.8% from 13.4% to 14.2%. The percentage share of Christians and Jains have remained same, whereas the share of Sikhs and Buddhists has reduced by 0.2% and 0.1% respectively. The census further gives the figures in absolute numbers. Accordingly the Hindu population was 96.63 crores and Muslim population was 17.22 crores. The Christian, Sikh, Buddhist and Jain population stood at: 2.78 crores, 2.08 crores, 0.84 crores, and 0.45 crores respectively.

**Population trends for major religious groups in India (1951-2011)**

(Source: 2011 Census of India. Office of the Registrar General & Censes Commissioner.)

Hindu population of the Independent India for the first time saw a decline below 80%. At the same time, the share of Muslim population has been consistently increasing from last several decades f we analyze the share of Hindu and Muslim population from 1951 till 2011, there is a slow but clear decline in the Hindu percentage, whereas there is a parallel increase in the Muslim population. In 1951, Hindus stood at 84.1% whereas Muslims stood at 9.8% of the total population at that time. Now, in 2011, Hindus stand at 79.8%, a decline of 4.3% in population share. On the other hand, Muslim population share has seen an increase of 4.4%.

The report further points out that, Hindu population in India is likely to decrease by another2.8% from its estimate of 79.5% in 2010 to 76.7% in 2015. This more or less, matches with the trend that has been seen in the census reports for the last six decades. The 2011 census also reveals that the % growth rate of Muslims in the states of Assam, Naga land, Meghalaya, Manipur, Mizoram, and Arunachal Pradesh that share the border with Bangladesh, is far above the national growth rate of Muslims. Even in Bihar, the growth rate is higher than national growth rate. In West Bengal and Tripura though the Muslim growth rate is not above national Muslim growth rate, it is still higher than Hindu growth rate.



Pradeep Kumar
Tenali.

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams**

# కరెంట్ అఫైర్స్

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ సూచీ ర్యాంకింగ్లో భారత్ ఎన్నో స్థానంలో కలదు?

**1. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాన్ని గుర్తించండి?**
1. సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం 1996 లో ఆమోదం పొందింది
2. 187దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలుచేశాయి.
3. సమగ్ర అణ్వస్త్ర పరీక్షల విభాగం నుండి ఇటీవల రష్యా బయటకు రావడం జరిగింది
4.పైవన్నీ సరైనవి

**2. ప్రపంచవ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండకముందే పెళ్లి పీటలు ఎక్కిన మహిళల సంఖ్య ఎన్ని కోట్ల కంటే ఎక్కువగా ఉంటుందని యూనిసెఫ్ నివేదికలు వెల్లడించింది?**
1. 65 కోట్లు 2. 55 కోట్లు
3. 75 కోట్లు 4. 35 కోట్లు

**3. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. ప్రత్యక్ష పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 22.02% పెరిగాయని ఐటి విభాగం వెల్లడించింది.
2. గత ఆర్థిక సంవత్సరం తో పోలిస్తే ప్రస్తుతం 21.28% అధికంగా నమోదు కావడం జరిగింది
3. నికర కార్పొరేట్ పన్ను వసూలు మొత్తం 12.48% గా నమోదు కావడం జరిగింది
4. పూర్తి ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా18.23 లక్షల కోట్లల్లో ఈ మొత్తం 58.15% కి సమానం
1. 1, 2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**4. జవహర్లాల్ నెహ్రూ ఇందిరా గాంధీకి రాసినలేఖలను లెటర్స్ ఫ్రమ్ ఏ ఫాదర్ టు హిస్ డాటర్ అలహాబాద్ జనరల్ లో ఏ సంవత్సరంలో ప్రచురించారు?**
1. 1929 2. 1919 3.1939 4. 1909

**5. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాన్ని గుర్తించండి?**
1. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా కాకుండా విషయాల వారీగా బోధించే పద్ధతిని ఇటీవల సింగపూర్ లో ప్రవేశ పెట్టడం జరిగింది.
2. ప్రపంచవ్యాప్తంగా నాలుగేళ్లకు ఒక్కసారి PISF పరీక్షలను నిర్వహిస్తున్నారు
3. వలస పాలన నాటి ఆలోచన ధోరణులకు ముగింపు పలికి సమానత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం కల్పిస్తూ పాఠశాల విద్యను సంస్కరించడం అనేటువంటిది 2001సంవత్సరం తర్వాత ప్రారంభమైంది
4. NEP 2020 లో భాగంగా కస్తూరి రంగన్ కమిటీని 2017 జులై లో నియమించడం జరిగింది
1. 1,2 మాత్రమే 2. 2, 3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4.పైవన్నీ సరికానివి

**6. ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ఐఐఎం నియామకానికి కేంద్రం కొత్త నిబంధనలు తీసుకురావడం జరిగింది
2. 9 మైతేయ అనుబంధ తీవ్రవాద సంస్థల పైన కేంద్రం నిషేధాన్ని నవంబర్ 14 న ప్రకటించింది
3. సి గార్డియన్స్ పేరుతో ఇటీవల చైనా పాక్ దేశాలు భారీ నౌకతల విన్యాసాలను నిర్వహించడం జరిగింది మరి ఈ తరహా విన్యాసాలు ప్రస్తుతం రెండవసారి నిర్వహించాయి.
1. 1,2 సరైనవి 3 సరికానిది
2. 2,3 సరైనవి 1 సరికానిది
3. 1 మాత్రమే సరైంది 2,3 సరికానివి
4. పైవన్నీ సరైన అంశాలు

**7. పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికానిది?**
1. బ్రిజిలాల్ నేతృత్వం లోని పార్లమెంటరీ కమిటీ తన నివేదికను నవంబర్ 11న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ కు అందజేశారు.
2. అత్యాచారం, సామూహిక అత్యాచారం, హత్యా తదితర నేరాలకు విధించే శిక్షల విషయంలో ఈ కమిటీ ఎటువంటి సిఫార్సులు చేయలేదు.
3. ఐపీసీ సెక్షన్ 377 ను కొనసాగించాలని ఈ సంఘం సిఫారసు చేసింది
1. 1,2 మాత్రమే 2.2,3 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

**8. భూటాన్ మరియు భారత్ కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశం ఏది?**
1. పశ్చిమబెంగాల్లోనే బనర్హత్ నుంచి భూటాన్ గేలెపు ప్రతిపాదిత రైల్వే మార్గం ఏర్పాటు పరిశీలన చేశారు
2. భూటాన్ రాజు వాంగ్ చుక్ నవంబర్ 7 న భారత్లో పర్యటించారు
3. మౌలిక వసతులు పెట్టుబడులు ఇంధనం విద్య ఆరోగ్యం అంతరిక్ష పరిజ్ఞానం మరియు సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాల గురించి ఇరుదేశాల నేతలు చర్చించారు
4. అస్సాంలోనీ వైద్య కళాశాలలో భూటాన్ విద్యార్థులకు అదనంగా 100 MBBS సీట్లు కేటాయించేందుకు భారత్ అంగీకరించింది
1. 1,2 మాత్రమే 2.2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. పైవన్నీ

**9. వలస కాలం నాటి పలు క్రిమినల్ చట్టాలకు చెల్లి చీటీ ఇస్తూ కేంద్రపార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను పార్లమెంటరీ స్థాయి సంఘం ఏ తేదీన ఆమోదించింది?**
1. నవంబర్ 7 2. నవంబర్ 8
3. నవంబర్ 6 4. నవంబర్ 5

**10. ఇటీవల కేంద్ర ముఖ్య సమాచార కమిషనర్ గా నియమితులైనటువంటి హీరాలాల్ సమారియ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
1. పంజాబ్ 2. రాజస్థాన్
3. గుజరాత్ 4. ఛత్తీస్గఢ్

**11. ప్రతి ఏటా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ను ఏ తేదీన నిర్వహిస్తారు?**
1. నవంబర్ 6 2. నవంబర్ 7
3. నవంబర్ 5 4. నవంబర్ 8

**12.2023 జాతీయ విద్యా దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?**
1. సుస్థిర అభివృద్ధి కోసం నవ్య రీతిలో విద్య
2. సుస్థిర భవిష్యత్తు కోసం నవ్య రీతిలో మార్గదర్శకత్వం
3. సుస్థిర భవిష్యత్తు కోసం నవ్య రీతిలో విద్యాభ్యాసం
4. సుస్థిర అభివృద్ధిలో సరికొత్త విద్యా విధానం

**13. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోనే NIRF ఏ సంవత్సరం నుంచి దేశంలోనే ఉన్నత విద్యా సంస్థల యొక్క మూల్యాంకనం చేపడుతుంది?**
1. 2014 2. 2015 3.2016 4. 2017

**14. భారత్ లో 2030 నాటికల్లా బాల్యవివాహాలను రూపుమాపాలంటే పటిష్ట కృషి అవసరమని పేర్కొన్నవారు?**
1. W. H. O 2. UNDP 3. UNO 4. UNICEF

**15. భారత్ మరియు అమెరికా రక్షణ విదేశాంగ మంత్రుల ఐదో విడత 2+2 చర్చలకు సంబంధించి సరికాని అంశం?**
1. ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడం
2. 31 రిపర్ డ్రోన్ల భారత్కు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు అమెరికా పేర్కొంది
3. సెమీ కండక్టర్ల వంటి కీలక పరిజ్ఞానాల విషయంలో సహకారం వంటి అంశాలపైచర్చించారు
4. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా దురుసు వ్యవహార శైలి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 4 మాత్రమే

**16. ఇటీవల మరణించినటువంటి సిపిఎం మాజీ లోక్సభ సభ్యుడు బాసు దేవాచార్యకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం ఏది?**
1. ఉపాధ్యాయ వృత్తి నుంచి కార్మిక ఉద్యమం ద్వారా రాజకీయాలలోకి ప్రవేశించారు
2. 1942 జులై 12 న పశ్చిమబెంగాల్లో జన్మించారు
3. 1980-2014 వరకు M. P గా పనిచేశారు
4. 2023 నవంబర్ 14 న మరణించడం జరిగింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 2,4 మాత్రమే 4. 1,4 మాత్రమే

**17.CITES కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ఈ కార్యక్రమాన్ని స్విట్జర్లాండ్ లోని జెనివా లో నవంబర్ 6 - 11 వ తేది వరకు నిర్వహించడం జరిగింది
2. కేంద్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి భూపేంద్ర కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1,2 మాత్రమే 4. పై రెండు సరైన అంశాలు

**18. గడిచిన 20వేల సంవత్సరాల కాలంలో గ్రీన్ ల్యాండ్ చుట్టుపక్కల సముద్ర ఉష్ణోగ్రతలు ఎన్ని డిగ్రీలు సెల్సియస్ వరకు పెరిగాయి?**
1. 0.2-0.05 2. 0.02 -0.07
3. 0.2-0.5 4. 0.2-0.07

**19. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన తొలి ఆంధ్ర మహిళ అయిన దువ్వూరి సుబ్బమ్మ ఏ సంవత్సరంలో మరణించారు?**
1. 1964 మే 31 2. 1967 జూన్ 31
3. 1965 మే 31 4. 1966 జూన్ 25

**20. ఆంధ్రప్రదేశ్లో గిరిజన స్వాభియాన్ ఉత్సవాలను ఏ తేదీ నుండి ఏ తేదీ వరకు నిర్వహించనున్నారు?**
1. నవంబర్ 15- నవంబర్ 25
2. నవంబర్ 15-నవంబర్ 26
3. నవంబర్ 15-డిసెంబర్ 12
4. నవంబర్ 15- డిసెంబర్ 10

**21. బందిచోడ్ దివస్ సందర్భంగా మెహల్ల మేళను ఘనంగా ఇటీవల ఏ రాష్ట్రంలో నిర్వహించారు?**
1. పంజాబ్ 2. రాజస్థాన్
3. ఉత్తర ప్రదేశ్ 4. పశ్చిమబెంగాల్

**22. ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవానికి సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని UNESCO ప్రకటించింది
2.తత్వశాస్త్ర పితామహుడిగా అరిస్టాటిల్ ను పేర్కొంటారు.
3. మొట్ట మొదటిసారిగా నవంబర్ 21 2002 లో నిర్వహించడం జరిగింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**23. కేంద్ర సాహిత్య పురస్కారానికి సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ఢిల్లీ త్రివేణి కళా సంఘం సభా భవనంలో ఈ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు
2. అకాడమీ అధ్యక్షుడిగా ప్రస్తుతం మాధవ్ కౌశిక్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చదువుల బాబుకు ఈ పురస్కారం లభించింది
4.చదువుల బాబు రచించిన వజ్రాల వరాలు అనేటటువంటి బాలల కథాసంపుటికి ఈ పురస్కారం లభించింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 2,4 మాత్రమే 4. 1,4 మాత్రమే

**24. ఏషియన్ వాటర్ బర్డ్స్ సెన్సెస్ 2023 నివేదికకు సంబంధించి సరికాని అంశం?**
1. కొల్లేరు అభయారణ్యానికి ఏటా మూడు లక్షల నుంచి 5 లక్షల పక్షులు విహారానికి వస్తూ ఉంటాయి
2. కొల్లేరు అభయారణ్యంలో మొత్తం 81,485 పక్షులు ఉన్నట్లు గుర్తించారు
3. కొల్లేరులో అత్యధికంగా రెండో స్థానంలో 6,869 పెలికాన్ పక్షులు కలవు
4. కొల్లేరు అభయ అరణ్యంలో అత్యధికంగా కోయిలలు 7,875 వరకు ఉన్నాయి
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. 1,4 మాత్రమే

**25. అణువార్ హెడ్లను మోసుకెళ్లగలిగే సామర్థ్యం ఉన్న ఖండాంతర క్షిపణిని ఇటీవల ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది?**
1. భారత్ 2. రష్యా 3. ఉత్తర కొరియ 4. చైనా

**26. వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సుకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ఢిల్లీలో నవంబర్ 4న భారత మండపంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు
2. ఈ కార్యక్రమంలో 80 పైగా దేశాలు 205 మంది ప్రతినిధులు పాల్గొన్నారు
3. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 3 నుంచి 6 వరకు నిర్వహించారు
1. 1 , 2.2 మాత్రమే 3. 3 మాత్రమే 4. పైవన్నీ

**27.2024 లో జరిగేటటువంటి ఐపిఎల్ సీజన్ కు సంబంధించిన ఆటగాళ్ల వేలం ప్రక్రియను తొలిసారిగా దుబాయిలో ఏ తేదీన నిర్వహించనున్నారు?**
1. నవంబర్ 30 2023 2. డిసెంబర్ 19 2023
3. జనవరి 30 2024 4. ఫిబ్రవరి 12 2024

**28. భారత్ తైవాన్ దేశాల వారు వీసా లేకుండానే తమ దేశంలో పర్యటించవచ్చని ఇటీవల థాయిలాండ్ ప్రకటించడం జరిగింది మరైతే ఈ యొక్క సడలింపు ఎప్పటి వరకు అమలులో ఉంటుంది?**
1. నవంబర్ 10 2023 నుండి -మే 12 2024
2. నవంబర్ 10, 23 నుండి డిసెంబర్ 10 2023
3. డిసెంబర్ 10-2023 -జనవరి 12 2024
4. నవంబర్ 10 2023 నుండి మే 10 2024

**29. సికిల్ సెల్ థలసీమియా వ్యాధులకు ప్రపంచంలోని మొట్టమొదటిసారిగా జన్యు చికిత్సను ప్రవేశపెట్టిన దేశం?**
1. రష్యా 2. అమెరికా
3. బ్రిటన్ 4. జర్మనీ

**30. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ సూచీలో 180 దేశాలతో కూడిన ర్యాంకింగ్లో భారత్ ప్రస్తుతం ఎన్నో స్థానంలో కలదు?**
1. 161 2. 152 3. 150 4. 160

### ANSWERS

1.4 2.1 3.1 4.1 5.4 6.3 7.2
8.4 9.3 10.2 11.2 12.3 13.3 14.4
15.2 16.3 17.3 18.3 19. 20.2 21.4
22.4 23.3 24.1 25.2
26.4 27.3 28.4
29.3 30.1



యన్.జగదీష్, ఫ్యాకల్టీ,
S. V అకాడమీ, తిరుపతి

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**101.విద్యాభివృద్ధి సూచిక (ఇడిఐ) 2010-11లో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?**
ఎ. కేరళ బి. తమిళనాడు
సి. పంజాబ్ డి. ఢిల్లీ

**102. భూగరిష్ట పరిమితి చట్టాన్ని, చట్టం అమలులో భాగంగా ఎంతమంది సభ్యులున్న కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు?**
ఎ. ఆరుగురు బి. నలుగురు
సి. ముగ్గురు డి. ఐదుగురు

**103.ప్రత్తిలో ఒక బేలు అంటే ఎంత?**
ఎ. 170 కిలోలు బి. 110 కిలోలు
సి. 180 కిలోలు డి. 100 కిలోలు

**104.ఒకదేశం ఆదాయం, ఆ దేశం ఖర్చు కంటే తక్కువగా ఉంటే అది ఏ బడ్జెట్ అవుతుంది?**
ఎ. మిశ్రమ బడ్జెట్ బి. లోటు బడ్జెట్
సి. మిగులు బడ్జెట్ డి. బాలెన్స్డ్ బడ్జెట్

**105.అటవీ భూములు ఇతర ఉపయోగాలకు మళ్ళించడం నిషేదించిన చట్టం ఏది?**
ఎ. అడవుల సంరక్షణ చట్టం-1967
బి. అడవుల సంరక్షణ చట్టం-1980
సి. అటవీ చట్టం-1996 డి. అటవీ చట్టం-1976

**106.పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను రూపొందించే వీలు లేనపుడు ప్రవేశ పెట్టే బడ్జెట్ ఏది?**
ఎ. జీరోబేస్డ్ బి. ఇంటీరియం
సి. ఔట్-కమ్ డి. ఫెర్‌ఫార్మెన్స్

**107.రైస్ బౌల్ ఆఫ్ ఇండియా అని పిలువబడే రాష్ట్రం ఏది?**
ఎ. పంజాబ్ బి. ఆంధ్రప్రదేశ్
సి. ఛత్తీస్‌ఘడ్ డి. పశ్చిమబెంగాల్

**108.మన రాష్ట్రంలో అమలు కానున్న 'జనశ్రీ భీమా' పథకం ఎవరికోసం ఉద్దేశించబడినది?**
ఎ. వృద్ధులు బి. మహిళలు
సి. పట్టణ మహిళలు డి. గర్భిణీ స్త్రీలు

**109.యుఎన్‌డిపి రూపొందించే మానవాభివృద్ధి సూచిలో గరిష్ట విలువ ఎంత?**
ఎ. 68 బి. 85 సి. 74 డి. 93

**110.మనదేశంలో క్రిందివాటిలో వేటి కారణంగా అడవులు ఎక్కువగా అంతరించిపోయాయి?**
ఎ. వ్యవసాయం బి. పరిశ్రమలు
సి. రోడ్లు డి. ఆనకట్టలు

**111.2011, జనవరి 24వ తేదీ రచ్చబండ కార్యక్రమం ఎక్కడ ప్రారంభమైనది?**
ఎ. చేవెళ్ళ బి. మహేశ్వరం
సి. డోలపేట డి. వనపర్తి

**112.జన్మభూమి పథకంను ఏ దేశ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రారంభించారు?**
ఎ. దక్షిణ కొరియా బి. రష్యా
సి. ఇజ్రాయిల్ డి. ఉత్తర కొరియా

**113.మొదటి ప్రణాళిక ప్రారంభంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఎన్ని టన్నులు?**
ఎ. 33 బి. 49 సి. 39 డి. 42

**114.కౌండిన్య వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఎక్కడ ఉంది?**
ఎ. గుంటూరు బి. కరీంనగర్
సి. నెల్లూరు డి. చిత్తూరు

**115.పేదరికగీతకు దిగువున ఉన్న మహిళలకు దీపం పథకం ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ. 2001 బి. 1999
సి. 2003 డి. 1998

**116.ఎటువంటి ఉత్పాదక కార్యకలాపాలలో పాల్గొనకుండా ఏకపక్షంగా పొందే ప్రతిఫలాలు ఏవి?**
ఎ. నిరపేక్ష లాభాలు బి. కార్పోరేట్ పన్నులు
సి. బదిలీ చెల్లింపులు డి.బదిలీకాని చెల్లింపులు

**117.మనరాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఖాయిలా పడుటకు ప్రధాన కారణం**
ఎ. ముడిసరుకుల కొరత బి.ఆర్థిక కారణాలు
సి. డిమాండు కొరత డి.సాంప్రదాయక పద్ధతులు

**118.భారతదేశంలో కాగితం ఉత్పత్తిలో మనరాష్ట్రం యొక్క స్థానం ఎంత?**
ఎ. 2 బి. 3 సి. 4 డి. 5

**119.పంటల భీమా లెక్కించుటకు ప్రామాణిక యూనిట్ ఏది?**
ఎ. మండలం బి. తాలూకా
సి. జిల్లా డి. గ్రామం

**120.ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రనేలలు అధికంగా గల ప్రాంతాల వరుసక్రమం ఏది?**
ఎ. కోస్తా ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ
బి. రాయలసీమ, కోస్తా ఆంధ్రా, తెలంగాణా
సి. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రా
డి. కోస్తా ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణా

**121.1956 నుండి 2006 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో అడవుల విస్తీర్ణమునకు సంబంధించి క్రింది వాటిలో ఏది సరైన సమాధానము?**
ఎ. 6.20 మిలియన్ హెక్టార్ల నుండి 5.57 మిలియన్ల హెక్టార్లకు తగ్గింది
బి. 5.57 మిలియన్ హెక్టార్ల నుండి 6.20 మిలియన్ హెక్టార్లకు పెరిగింది.
సి. 6.20 మిలియన్ హెక్టార్ల వద్ద స్థిరంగా ఉంది
డి. 5.57 మిలియన్ హెక్టార్ల వద్ద స్థిరంగా ఉంది.

**122.ప్రణాళిక లేని ప్రభుత్వ రంగం కొంతవరకైనా అభివృద్ధిని సాధించగల్గుతుంది. కాని ప్రభుత్వ రంగం లేని ప్రణాళిక కాగితాలకే పరిమితం అవుతుంది అని వ్యాఖ్యానించినది ఎవరు?**
ఎ. హేన్సన్ బి. కారల్ మార్క్స్
సి. జాన్ మేవార్డు కీన్స్ డి. ఆడమ్ స్మిత్

**123.1947లో మొదట స్టెర్లింగ్‌తో రూపాయి విలువను ఎంతకు నిర్వచించారు?**
ఎ. 14.44 రూ. బి. 11.11రూ
సి. 13.33 రూ. డి. 12.22 రూ.

**124.ప్రైవేటీకరణ అనే పదమును మొదట ప్రస్థావించిన ఆర్థికవేత్త**
ఎ. మార్గరేట్ థాచర్ బి. ప్రీటర్ డ్రేకర్
సి. శామ్యూల్ సన్ డి. జె.యస్. మిల్

**125.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విలీనమైన కార్యక్రమం ఏది?**
ఎ. పి.ఎమ్. గ్రామోదయ యోజన
బి. పి.ఎమ్. గ్రామసడక్ యోజన
సి. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన
డి. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన

**126.సింగూర్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు?**
ఎ. గోదావరి బి. వంశధార
సి. మూసీ డి. మంజీర

**127.జిఎస్‌డిపి పరంగా రాష్ట్రాలని అవరోహణ క్రమంలో రాసిన క్రింది వాటిలో సరైనది**
ఎ.మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్
బి.మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్
సి.ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్
డి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్



## ప్రాక్టీస్ ప్రశ్నలు

**128.రాష్ట్రంలో స్థిరధరలకు ఆధార సంవత్సరమును ఎవరు నిర్ణయిస్తారు?**
ఎ. సిఎస్ఓ బి. కేంద్ర ప్రణాళికా సంఘం
సి. రాష్ట్ర ప్రణాళికా బోర్డు డి. ఎన్ఎస్ఎస్ఓ

**129.2009-10 సంవత్సరానికి రాష్ట్రంలో అధిక ఆదాయం గల జిల్లా**
ఎ. గుంటూరు బి. విశాఖపట్నం
సి. హైదరాబాదు డి. పశ్చిమగోదావరి

**130.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బ్లాక్ గెలాక్సి గ్రానైట్‌కు ప్రసిద్ధి చెందిన ప్రాంతం**
ఎ. చీమకుర్తి-ప్రకాశం
బి. బండ్లపల్లి-అనంతపురం
సి. పులివెందుల-కడప డి. వైరా-ఖమ్మం

**131.1898-99 సంవత్సరంలో విలియం డిగ్బీ అంచనాల ప్రకారం దేశ తలసరి ఆదాయం ఎంత?**
ఎ. 32రూపాయలు బి. 26 రూపాయలు
సి. 17 రూపాయలు డి. 20 రూపాయలు

**132.నైజాం ప్రాంత మధ్యవర్తుల నిషేద చట్టంను సిఫార్సు చేసిన కమిటి ఏది?**
ఎ. మెయిలీ కమిటి బి. టంగుటూరి ప్రకాశం
సి. కుమారప్ప కమిటి
డి. హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటి

**133.లీగల్ టెండర్ మణి అంటే ఏమిటి?**
ఎ. కరెన్సీ నోట్లు బి. బిల్లులు
సి. చెక్కులు డి. డ్రాఫ్టులు

**134.స్టాగ్ ఫ్లేషన్ అంటే**
ఎ. ధరలు తగ్గుతున్న నేపథ్యంలో సప్లయి కొరత
బి. నిరుద్యోగితతో పాటు పడిపోతున్న ధరలు
సి. అధిక ద్రవ్యోల్భణంతో కూడిన అధిక నిరుద్యోగిత రేటు
డి. ఆర్థిక మాంద్యంతో కూడిన అధిక ఉత్పత్తులు

**135.శాశ్వత భూమిశిస్తు విధానంనకు సంబంధం లేనిది**
ఎ. మొదట బెంగాలులో ప్రవేశపెట్టారు
బి. రైతులు సమిష్టిగా భూమిశిస్తు చెల్లించాలి
సి. దీనిని కారన్ వాలీస్ ప్రవేశ పెట్టినారు
డి. దీనికి మరోపేరు జమిందారీ విధానం

**136.ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించిన సంవత్సరం**
ఎ. 1905 బి. 1915
సి. 1904 డి. 1914

**137.వాస్తవిక జాతీయ ఆదాయం అంటే**
ఎ. మార్కెట్ ధరల్లో జిఎన్‌పి×100/ఆధార సంవత్సర ధరల సూచీ
బి. ఆధార సంవత్సర ధరల సూచీ×100/మార్కెట్ ధరల్లో జిఎన్‌పి
సి. ప్రస్తుత ధర సూచీ ×100/మార్కెట్ ధరల్లో జిఎన్‌పి
డి. మార్కెట్ ధరల్లో జిఎన్‌పి×100/ప్రస్తుత సంవత్సర ధరల సూచీ

**138.మానవాభివృద్ధి సూచికను ఏ విధంగా లెక్కిస్తారు?**
ఎ.గరిష్ట విలువ+కనిష్ట విలువ/వాస్తవిక విలువ-కనిష్ట విలువ
బి.వాస్తవిక విలు-కనిష్ట విలువ/గరిష్ట విలువ - కనిష్ట విలువ
సి. వాస్తవిక విలువ -కనిష్ట విలువ / కనిష్ట విలువ - గరిష్టవిలువ
డి. వాస్తవిక విలువ - కనిష్ట విలువ / గరిష్ట విలువ + కనిష్ట విలువ

**139.పోస్టల్ స్టాంప్ కాలేజి ఆఫ్ ఇండియా ఎక్కడ ఉంది?**
ఎ. లక్నో బి. భువనేశ్వర్
సి. బెంగుళూరు డి. ఘజియాబాద్

**140.బ్రిటీష్‌వారు ప్రవేశపెట్టిన ఏ భూస్వామ్య పద్ధతిని సామాజిక వ్యవసాయక విధానంగా పిలిచారు?**
ఎ. రైత్వారీ విధానం బి. మహల్వారీ విధానం
సి. జమిందారీ విధానం డి. కౌలుదారీ విధానం

141.అఖిల భారత వారోత్సవాలు జరుపుకునే వారం
ఎ. నవంబరు 14 నుండి 20 వరకు
బి. ఆగష్టు 14 నుండి 20 వరకు
సి. అక్టోబరు 14 నుండి 20 వరకు
డి. జులై 14 నుండి 20 వరకు

**142.వన సంరక్షణ సమితుల ముఖ్య ఉద్దేశం**
ఎ. గిరిజనాభివృద్ధి బి. అటవీ ఉత్పత్తుల అమ్మకం
సి. అడవుల రక్షణలో ప్రజల భాగస్వామ్యం
డి. అటవీ విధాన రూపకల్పన

143.భూగరిష్ట పరిమితి చట్టం చేయబడిన సంవత్సరం
ఎ. 1973 బి. 1983 సి. 1961 డి. 1963

**జవాబులు :**

101)ఎ, 102)డి, 103)ఎ, 104)బి, 105)బి,
106)బి, 107)సి, 108)సి, 109)బి, 110)ఎ,
111)సి, 112)ఎ, 113)సి, 114)డి, 115)బి,
116)సి, 117)బి, 118)ఎ, 119)డి, 120)సి,
121)బి, 122)ఎ, 123)సి, 124)బి, 125)సి,
126)డి, 127)బి, 128)ఎ, 129)సి, 130)ఎ,
131)సి, 132)డి, 133)ఎ, 134)సి, 135)బి,
136)ఎ, 137)డి, 138)బి,
139)డి, 140)బి, 141)ఎ,
142)సి, 143)ఎ



Dr.M.Reddi Ramu,
Proffessor
Viswam Engineering
College, Angallu

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. కొట్టాపురం నుండి కొల్లంను కలిపే జాతీయ జలరహదారి ఏది?**
1. గంగా-భగీరథ-హుగ్లీ జలమార్గం
2. బ్రహ్మపుత్ర నదీ జలమార్గం
3. కేరళ తీరప్రాంత జలమార్గము
4. గోదావరి-కృష్ణానదుల జలమార్గము.

**2. క్రింది ప్రధాన ఓడరేవులను దక్షిణం నుండి ఉత్తరంకు వరుసక్రమంలో అమర్చండి.**
1. ముంబాయి, కాండ్ల, మంగుళూరు, మర్మగోవా
2. మంగుళూరు, కాండ్ల, మర్మగోవా, ముంబాయి
3. కాండ్ల, ముంబాయి, మర్మగోవా, మంగుళూరు
4. మంగుళూరు, మర్మగోవా, ముంబాయి, కాండ్ల

**3. క్రింది వాటిని జతపరచండి**
**ఓడరేవు ప్రాంతం**
**1. మర్మగోవా ఎ. తమిళనాడు**
**2. కాండ్లా బి. గోవా**
**3. పారాదీప్ సి. గుజరాత్**
**4. ట్యుటికోరిన్ డి. ఒడిస్సా**
1. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**4. కాండ్లా ఓడరేవుకి సంబంధించి ఈ క్రింది అంశాలను పరిశీలించండి.**
ఎ. పోటు పాటుల (మీద) ఆధారిత ఏకైక ఓడరేవు
బి. భూకంపాలు సంభవించే ముంపు ఉన్న ఓడరేవు
సి. ఓడరేవు అభివృద్ధికి ఇపి3 (ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్), ఎఫ్‌టి2 (ఫ్రీ ట్రేడ్ జోన్), ఎస్ఇ2 (స్పెషల్ ఎకనామిక్ జోన్)ను ఇక్కడ ప్రకటించారు.
డి. దేశ విభజనానంతరం అభివృద్ధి చెందిన ఓడరేవు. దీనిని విభజన సంతానంగా పిలుస్తారు. దీనికి దీన్‌దయాళ్ పోర్ట్‌గా పేరు మార్చారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**5. సాగరమాల ప్రాజెక్టుకు సంబంధించి క్రింది వాటిని పరిశీలించండి?**
ఎ. ఓడరేవులను ఒకదానితో ఒకటి అనుసంధానం చేస్తూ రోడ్లు, రైల్వే మార్గాలతో కలిపే ఒక బృహత్తర పథకం
బి. తీర ప్రాంత సమాజ అభివృద్ధి చేయడం.
సి. ఈ ప్రాజెక్టు 9 రాష్ట్రాలలో నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది.
డి. 577 ప్రాజెక్టులు దీనిలో అమలు చేస్తున్నారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియుసి 4. ఎ,బి,సి మరియు డి

**6. ఈ క్రింది వానిలో ఏ వాక్యం తప్పుగా ఉన్నది?**
1. కొచ్చిన్ పోర్ట్ సరస్సు ముఖద్వారంలో ఉన్నది.
2. చెన్నై ఒక సహజ నౌకాశ్రయం
3. విశాఖపట్టణం లోతైన భూపరివేష్ఠిత రేవు.
4. కాండ్ల అనేది టైడల్ రేవు పట్టణం

**7. ఈ క్రింది ఏ రాష్ట్రంలో జాతీయ జలమార్గం-4 అభివృద్ధి చేయబడుతుంది?**
1. మహారాష్ట్ర 2. కేరళ
3. ఆంధ్రప్రదేశ్ 4. ఒడిస్సా

**8. తూర్పుతీరంలో లేని ఓడరేవులు ఏవి?**
ఎ. ఎన్నోర్ ఓడరేవు బి. ట్యుటికోరిన్ ఓడరేవు
సి. నవసేన ఓడరేవు డి. పారదీప్ ఓడరేవు
1. ఎ మరియు సి 2. సి మరియు డి
3. సి మాత్రమే 4. ఎ,బి మరియు సి

**9. జాతీయ నీటిమార్గము -1 వేటిమధ్య ఉన్నది?**
1. సాదియా-దుబ్రి 2. కాకినాడ-పుదుచ్చేరి
3. కొత్తపురం-కొల్లాం 4. అలహాబాద్-హాల్దియా

**10. క్రింది వాటిని జతపరచుము**
1. కాండ్ల ఎ. అతిపెద్ద ఓడరేవు
2. చెన్నై బి. నదీ ఆధారిత ఓడరేవు
3. ముంబై సి. టైడల్ ఓడరేవు
4. కోల్‌కత్తా డి. కృత్రిమ ఓడరేవు
1. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**11. క్రింది వాటిలో సరికానిది ఏది?**
1. ఎన్.డబ్ల్యు-2 సాదియా నుండి దుబ్రి వరకు ప్రకటించారు.
2. ఎన్.డబ్ల్యు-2 పొడవు 891 కి.మీ.
3. ఎన్.డబ్ల్యు-5 ను గోదావరి, కృష్ణా నదుల కాలువల్లో ప్రకటించారు.
4. ఎన్.డబ్ల్యు-2నే బ్రహ్మపుత్ర జలమార్గము అంటారు.

**12. 'నేషనల్ షిప్పింగ్ డే' ని ఏ రోజు పాటిస్తారు?**
1. మార్చి 26 2. మార్చి 28
3. మార్చి 22 4. మార్చి 25

**13. అంతర్జాతీయ జలమార్గాలకు సంబంధించి ఈ క్రింది అంశాలలో సరైన దానిని గుర్తించండి?**
ఎ. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యుఏఐ)ను 1986 సం.లో స్థాపించారు.
బి. ఐడబ్ల్యుఏఐ ప్రధాన కార్యాలయం నోయిడా వద్ద కలదు.
సి. ప్రస్తుతం దేశంలో 6 జాతీయ జలమార్గాలు ఉన్నాయి.
డి. జాతీయ జలమార్గాల చట్టం 2016 దేశంలో అదనంగా 106 జాతీయ జలమార్గాలుగా గుర్తించాలని నిర్ణయించింది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి



# జల రవాణా

**14. ఈ క్రింది ఇచ్చిన వాటిని జతపరుచుము**
**ఓడరేవు మరొక పేరు**
1. కొచ్చిన్ పోర్ట్ ఎ. కామరాజన్ ఓడరేవు
2. విశాఖపట్నం పోర్ట్ బి. వి.ఓ. చిదంబరం
3. ట్యుటికోరిన్ పోర్ట్సి. మాంచెస్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
4. ఎన్నోర్ ఓడరేవు డి. అరేబియా సముద్రపు రాణి
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**15. క్రింది ప్రధాన ఓడరేవులను ఉత్తరం నుండి దక్షిణంకు అమర్చండి.**
1. ట్యుటికోరిన్, చెన్నై, ఎన్నోర్, పారాదీప్
2. పారాదీప్, ఎన్నోర్, చెన్నై, ట్యుటికోరిన్
3. పారాదీప్, ఎన్నోర్, ట్యుటికోరిన్, చెన్నై
4. పారాదీప్, ట్యుటికోరిన్, ఎన్నోర్, చెన్నై

**16. ప్రతిపాదన (ఎ) : రవాణా మార్గాలన్నింటిలో కెల్లా అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న రవాణా జలరవాణా**
**కారణం (ఆర్) : నీటికి కదిలే గుణం ఉండడం వలన దానిపై తేలే వస్తువులను సులభంగా కదిలిస్తుంది.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**17. ఓడరేవులు అధికంగా గల రాష్ట్రం**
1. తమిళనాడు 2. గుజరాత్
3. మహారాష్ట్ర 4. పశ్చిమబెంగాల్

**18. భారతదేశంలో జలమార్గాల పరంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు**
1. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్
2. గోవా, కేరళ, మహారాష్ట్ర
3. ఒడిస్సా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్
4. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్

**19. ఒక కృత్రిమ పోర్టును దేశీయంగా నిర్మించి, దాన్ని సుదీర్ఘమైన కాలువల ద్వారా సముద్రాన్ని కలిపే అవకాశాలను పరిశీలించిన రాష్ట్రం ఏది?**
1. ఆంధ్రప్రదేశ్ 2. రాజస్థాన్
3. ఛత్తీస్‌ఘడ్ 4. కర్ణాటక

**20. ప్రతిపాదన (ఎ) - భారతదేశంలోని కోల్‌కత్తా, ముంబాయి మరియు చెన్నై ఓడరేవులకు ఆనుకొని ఉన్న పోషక ప్రాంతాలలో పారిశ్రామిక ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి.**
**కారణం (ఆర్) - ఈ ఓడరేవులు తమ పోషక ప్రాంతాలలో లభించే ముడి సరుకులను పొందదానికి మరియు ప్రపంచ మార్కెట్‌లను చేరటానికి అనువుగా ఉంటుంది.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**21. క్రింది వాటిలో సరికానిది ఏది?**
ఎ. దేశంలో ఏకైక కార్పోరేట్ ఓడరేవు - ఎన్నోర్ ఓడరేవు
బి. భారతదేశంలో అత్యంత సురక్షితమైన ఓడరేవు - విశాఖపట్నం ఓడరేవు
సి. మానవనిర్మిత ఓడరేవు - కొచ్చిన్
డి. ముత్యపు చిప్పలకు ప్రసిద్ధి - ట్యుటికోరిన్ ఓడరేవు
1. ఎ మరియు సి 2. సి మరియు బి
3. సి మాత్రమే 4. సి మరియు డి

**22. జాతీయ జలమార్గము -3 (ఎన్.డబ్ల్యు-3) లో లేని కాలువను గుర్తించుము**
ఎ. కొట్టాపురం నుండి కొల్లం వరకు
బి. ఉద్యోగ మండలం కాలువ
సి. చంపాకరన్ కాలువ
డి. జియోన్ కాలి-చార్ భాటియా
1. ఎ మరియు బి 2. బి మాత్రమే
3. బి మరియు సి 4. డి మాత్రమే

**23. క్రింది వాటిని జతపరుచుము**
**ఓడరేవు ప్రత్యేకం**
1. కృష్ణపట్నం ఎ. భారీ తరహా ఓడరేవు
2. న్యూ మంగుళూరు బి. అత్యంత రద్దీ గల
3. ముంబాయి సి. గేట్ వే ఆఫ్ కర్ణాటక
4. పోర్టుబ్లేయర్ డి. తొలి గ్రీన్ ఫీల్డ్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి

**24. సేతు సముద్రం కెనాల్ ప్రాజెక్టు గురించి సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. దీనిని భారత నేవీ కమాండర్ అయిన ఎ.డి. టేలర్ గారు ప్రతిపాదించారు.
బి. ఈ ప్రాజెక్టు గల్ఫ్ ఆఫ్ మన్నార్‌ను పాక్ జలసంధిని కలుపుతుంది.
సి. స్వాతంత్ర్యం తరువాత 1999లో ప్రారంభించారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**25. ప్రపంచంలో అత్యధిక పూడిక సమస్యను ఎదుర్కొంటున్న ఓడరేవు ఏది?**
1. కోల్‌కత్త ఓడరేవు 2. ముంబాయి ఓడరేవు
3. పారాదీప్ ఓడరేవు 4. ట్యుటికోరిన్ ఓడరేవు

**26. విశాఖపట్నం ఓడరేవుకి సంబంధించిన అంశాలను పరిశీలించండి?**
ఎ. డాల్ఫిన్ నోస్ కొండల వల్ల ఏర్పడ్డది.
బి. తూర్పు తీరంలో ఏకైక సహజ ఓడరేవు.
సి. ప్రధాన ఓడరేవులలో ఈ ఓడరేవు లోతైనది
డి. జపాన్‌కు ఇనుమును ఎగుమతి చేస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**27. క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించుము**
1. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-1ను 1986లో ప్రకటించారు.
2. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-1 5 రాష్ట్రాలలో విస్తరించి ఉంది.
3. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-1 1620 కి.మీ. పొడవుతో కలదు.
4. జాతీయ జలమార్గం-1 పై ఉన్న ప్రధాన ఓడరేవు - కోల్‌కత్తా ఓడరేవు.

28. జాతీయ జలమార్గం-4 (ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-4)లో ఉన్నటువంటి కాలువలను గుర్తించుము.
ఎ. కాకినాడ కాలువ
బి. ఏలూరు కాలువ
సి. కొమ్మమూరు కాలువ
డి. బకింగ్‌హామ్ కాలువ
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**29. భారత్ ఇతర దేశాలలో నిర్మిస్తున్న ఓడరేవులు ఏవి?**
ఎ. మయన్మార్-సిట్వే
బి. శ్రీలంక-హంబన్‌టోనా
సి. ఇరాన్-చాబహార్ పోర్ట్
డి. పాకిస్తాన్-గ్యాదర్ ఓడరేవు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**30. కలదాన్ మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్టులోని సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. భారతదేశ తూర్పు ప్రాంతాన్ని మయన్మార్‌లో జల మరియు రోడ్డు రవాణా ద్వారా అనుసంధానించే పథకం
బి. ఇది కోల్‌కత్తా ఓడరేవు నుండి సిట్వే ఓడరేవు వరకు.
సి. కలదాన్ నదీ మార్గం ద్వారా కలుపుతుంది.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మాత్రమే 4. ఎ,బి మరియు సి.

**31. క్రింది వానిలో సరికాని అంశాలను ఎంచుకొనుము.**
1. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-16 ప్రధాన మార్గం జియోంకాళి నుండి ఛార్ భాటియా వరకు
2. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-16మార్గంనే ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-6 గా పిలిచేవారు.
3. ఎన్‌డబ్ల్యుడబ్ల్యు-16 ప్రధాన నది బరాక్ నది. దీనినే భారక్ కెనాల్ జలమార్గం అంటారు.
4. దీని పొడవు 121 కి.మీ.

**జవాబులు :**

**1)3, 2)4, 3)1, 4)4, 5)4, 6)2, 7)3, 8)3, 9)4, 10)1, 11)3, 12)2, 13)4, 14)1, 15)2, 16)1, 17)3, 18)4, 19)2, 20)1, 21)3, 22)4, 23)2, 24)3, 25)1, 26)4, 27)2, 28)4, 29)3, 30)4. 31)1**



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ,
హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**ఐదవ ప్రణాళిక - వివిధ కార్యక్రమాలు :**

- 1974 మే 18న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించారు. ఇందిరాగాంధీ, 1975, జులై 1న 20 సూత్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదరికాన్ని నిర్మూలించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యం.
- గ్రామాల్లో త్రాగునీరు, విద్య, వైద్యం, పరిశుభ్రత, రవాణా కల్పిస్తూ, పేదరిక నిర్మూలన కోసం 1975లో కనీస అవసరాల కార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు. నరసింహన్ కమిటీ సూచనల మేరకు ఇదే సంవత్సరం అక్టోబరు 2న దేశవ్యాప్తంగా 5 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేసారు. ప్రస్తుతం వీటిసంఖ్య 43. ఇదే సంవత్సరంలో నిర్బంధ కుటుంబ నియంత్రణ చట్టం, శిశుసమగ్ర అభివృద్ధి పథకం, గిరిజన అభివృద్ధి పథకం ఏర్పాటు చేసారు.
- స్త్రీల వివాహ వయస్సు 14 సంవత్సరముల నుండి 18 సంవత్సరములకు, పురుషుల వివాహ వయస్సు 18 నుండి 21 సంవత్సరములకు పెంచుతూ 1976లో మొదటి జనాభా విధానాన్ని ప్రకటించారు. ఇదే సంవత్సరంలో ఏ.పి. సీడ్స్ కార్పోరేషన్, సామూహిక అడవుల కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.
- ఎడారి విస్తృతిని నియంత్రించడం కోసం ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకం మరియు పనికి ఆహార పథకం, అంత్యోదయ కార్యక్రమం మొదలైన వాటిని 1977లో ఏర్పాటు చేసారు.

**నిరంతర ప్రణాళిక (రోలింగ్ ప్లాన్) :**

- 1977లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం, 1977-78లో 5వ ప్రణాళికను నిలిపివేసిన తర్వాత 1978-83 కాలానికి గాను మొరార్జిదేశాయ్ నేతృత్వంలో ఆరవ పంచవర్ష ప్రణాళికను నిరంతర ప్రణాళిక రూపంలో అమలు చేసేందుకు రూపకల్పన చేసారు.
- మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, నిరంతర ప్రణాళిక రూపకర్త అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డి.టి. లక్డావాలా నేతృత్వంలో 1978 ఏప్రిల్1న ఈ ప్రణాళికను ప్రవేశపెట్టారు. మొదటిసారిగా రోలింగ్ ప్లాన్ కాన్సెప్ట్‌ను స్వీడన్ దేశస్థుడైన గున్నార్ మిర్థాల్ ప్రతిపాదించారు. ఇతడు వ్రాసిన గ్రంథం ఎషియన్ డ్రామా. రోలింగ్ ప్లాన్స్‌ను ప్రపంచంలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన దేశం నెదర్లాండ్స్.
- రోలింగ్ ప్లాన్ అంటే ప్రతి సంవత్సరం ప్లాన్ యొక్క పనితీరును అంచనా వేస్తారు మరియు మరుసటి సంవత్సరంలో ప్రణాళికను అంచనాల ప్రకారం మార్పులు చేర్పులు చేసి నిరంతరం కొనసాగేటట్లు చూడడం.
- మనదేశంలో కొంత కాలానికే జనతా ప్రభుత్వం పడిపోవడం, 1980లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 6వ ప్రణాళిక పూర్తికాలం కొనసాగలేదు. జనతా ప్రభుత్వ పాలనాకాలంలోని రెండు ఏళ్ళలో అనగా 1978-79, 1979-80 సంవత్సరంలో అమలు చేసిన వాటిని వార్షిక ప్రణాళికలుగా పరిగణిస్తారు.
- ఈ నిరంతర ప్రణాళికా కాలంలో 1978-83 కాగా, దీని అమలు కాలం 1978-80.

**నిరంతర ప్రణాళిక - అమలు చేయబడిన కార్యక్రమాలు :**

- గ్రామీణ పేదవారి సంపూర్ణ అభివృద్ధి కోసం 1978-1979లో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ - ఐఆర్‌డిపి) ను 2,300 బ్లాకులలో అమలుచేసి 1980 సంవత్సరం నుండి దేశవ్యాప్తం చేసారు.
- గ్రామీణ యువతకు శిక్షణాపథకం (ట్రైనింగ్ ఫర్ రూరల్ యూత్ ఫర్ సెల్ఫ్-ఎంప్లాయ్‌మెంట్-ట్రైసెమ్) ను 1979లో ఏర్పాటు చేసారు. దారిద్ర్యరేఖకు కింద వున్న 18-35 సంవత్సరాల యువతకు స్వయం ఉపాధికి సంబంధించి శిక్షణాకార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా ఐఆర్‌డిఏ ద్వారా రుణ సౌకర్యం ఏర్పాటుచేస్తారు. ఈ పథకం కింద ఖర్చులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో భరిస్తాయి. ఈ పథకం తర్వాత ఐఆర్‌డిపితో చేయబడింది.
- మనదేశంలో మొదటిసారిగా 5.9%, ఋణాత్మక వృద్ధిరేటు 1979-80లో నమోదైంది.

# ప్రాక్టీస్ ప్రశ్నలు

**11. నిరంతర ప్రణాళికకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.**

ఎ. భారత్‌లో డి.టి.లక్డావాలా దీని డ్రాఫ్ట్‌ను తయారుచేసాడు.
బి. నిరంతర ప్రణాళిక భావనను రూపొందించినది గున్నార్ మిర్థాల్
సి. దీనిని జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
డి. 1981-82లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.
జవాబు : డి

**12. ఈ కాలానికి రోలింగ్ ప్లాను (నిరంతర ప్రణాళిక) రూపొందించబడినది.**

ఎ. 1974-97 బి. 1985-90
సి. 1978-83 డి. 1992-97
జవాబు : సి

**13. రోలింగ్ ప్లాన్‌ను మనదేశంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది?**

ఎ. భారత జాతీయ కాంగ్రెస్ బి. జనతా పార్టీ
సి. కమ్యునిస్ట్ పార్టీ డి. నేషనల్ పీపుల్స్ పార్టీ
జవాబు : బి

**14. రోలింగ్ ప్లాన్ గురించిన కింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి.**

1. ఒక సంవత్సరానికి ఒక ప్రణాళిక
2ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం ప్రణాళిక సమీక్షించబడుతుంది.
3. 10, 15 లేదా 20 సంవత్సరాలకు ముందస్తుగా అవసరమైన ప్రణాళిక
4.3,4 లేదా 5 సంవత్సరాలకు లక్ష్యాలను నిర్ధేశించిన ప్రణాళిక.

దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన జవాబును నిర్ణయించుకోండి.
ఎ. 2 మరియు 3 మాత్రమే సరైనవి.
బి. 1 మరియు 3 మాత్రమే సరైనవి
సి. 1,2,3 మరియు 4 సరైనవి
డి. 1 మరియు 4 మాత్రమే సరైనవి.
జవాబు : సి

**15. కింది ప్రకటనలను గమనించండి.**

1. ఐఆర్‌డిపిని 1978-79లో ప్రారంభించారు.
2. ట్రైసమ్ పథకం ఐఆర్‌డిపితో అనుసంధానం చేయబడింది.
3. నిరంతర ప్రణాళికా కాలంలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు డి.టి. లక్డావాలా
4. నిరంతర ప్రణాళికా కాలంలో భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చారు.

పైన ఇవ్వబడిన స్టేట్‌మెంట్‌లలో సరైనది గుర్తించుము
ఎ. 1 మరియు 2 మాత్రమే సరైనవి.
బి. 1,2 మరియు 3 మాత్రమే సరైనవి.
సి. 3 మరియు 4 మాత్రమే సరైనవి
డి. 2,3 మరియు 4 మాత్రమే సరైనవి.
జవాబు : బి

**16. నిరుద్యోగ నిర్మూలన ప్రణాళిక అని కింది వానిలో దేనిని పేర్కొంటారు?**

ఎ. 5వ ప్రణాళిక బి. 6వ ప్రణాళిక
సి. 7వ ప్రణాలిక డి. నిరంతర ప్రణాళిక
జవాబు : బి

**17. ఈ క్రింది ఏ ప్రణాళిక వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధికి జాతీయ బ్యాంకు స్థాపనకు దారి తీసింది?**

ఎ. 3వ ప్రణాళిక బి. 4వ ప్రణాళిక
సి. 5వ ప్రణాళిక డి. 6వ ప్రణాళిక
జవాబు : డి

**18. క్రింది ప్రకటనలను గమనించండి.**

1. తివారీ కమిటీ సూచనల మేరకు ద సిక్ ఇండస్ట్రియల్ కంపెనీస్ యాక్ట్ ఏర్పాటు
2. శివరామన్ కమిటి సూచనల మేరకు నాబార్డ్ ఏర్పాటు
3. పేదరికంపై ప్రత్యక్ష చర్యలను తీసుకున్న ప్రణాళికగా 6ను పేర్కొంటారు.
4. 6వ ప్రణాళిక రూపకర్త - లక్డావాలా

ఎ. 1,2,3,4 సరైనవి బి. 3,4 మాత్రమే సరైనవి
సి. 1,4 సరైనవి డి. 2 మరియు 3 సరైనవి.
జవాబు : సి

**20. క్రింది వానిలో సరికాని అంశాన్ని గుర్తించుము.**

1. 1982లో డ్వాక్రా పథకం ఏర్పాటు
2. 1983లో ఆర్‌ఎల్‌ఇజిపి పథకం ఏర్పాటు
3. 1984లో ఐఆర్‌బిఐ స్థాపన
4. 1980లో ఎన్‌ఆర్‌ఇపి ప్రారంభం.

జవాబు : 3

వివరణ : 6వ ప్రణాళిక (1980-85)

- 1980లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర ప్రణాళికను రద్దు చేసి ఆరవ ప్రణాళికను (1980-85) ప్రవేశపెట్టింది. ప్రణాళికాసంఘం అధ్యక్షులు ఇందిరాగాంధీ మరియు రాజీవ్‌గాంధీ, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు ఎన్.డి. తివారి, ఎస్.బి. చవాన్.
- ఈ ప్రణాళిక రూపకర్త డి.టి. లక్డావాలా, ప్రణాళికావ్యూహం నాలుగురంగాల నమూనా. ఈ ప్రణాళిక 5.2% వృద్ధి లక్ష్యంగా, ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే 5.7% వృద్ధిరేటు నమోదైంది. దీనితో మనదేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దేశంగా రూపొందింది. కావున 6వ ప్రణాళికను నిరుద్యోగ నిర్మూలన ప్రణాళికగా పేర్కొంటారు.
- ఈ ప్రణాళికలో శక్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. శక్తి (విద్యుత్) పై 28.1%, వ్యవసాయం మరియు నీటిపారుదల పై 24%, రవాణా, సమాచారాలపై 16%, పరిశ్రమలు-ఖనిజాలపై 15.5%, సాంఘికసేవలపై 14.6% నిధులు కేటాయించారు. ఈ ప్రణాళిక ఖర్చు చేసిన మొత్తం రూ. 39,426 కోట్లు.
- 6వ ప్రణాళిక ఆర్థిక సరళీకరణకు నాంది పలికింది. ధరల నియంత్రణను తొలగించి రేషన్ దుకాణాలను మూసివేసారు. ఫలితంగా ఆహారధాన్యాల ధరలు పెరగటాని, జీవన వ్యయం పెరుగుదలకు దారితీసింది.

**ఆరవ పంచవర్ష ప్రణాళిక-లక్ష్యాలు :**

1. సామాజిక, ప్రాంతీయ మరియు ఆర్థిక అసమానతలను తొలగించడం.
2. ప్రజల నిరక్షరాస్యత నిర్మూలన
3. పేదరిక నిర్మూలన. దీనికోసం ఎన్‌ఆర్‌ఇపి, ఐఆర్‌డిపి, ఆర్‌ఎల్‌ఇజిపి వంటి భిన్నమైన కార్యక్రమాల ఏర్పాటు.
4. ఆర్థిక, సాంకేతిక స్వావలంబన.
5. జనాభా పెరుగుదల నియంత్రణ
6. పర్యావరణ పరిరక్షణ.

**6వ ప్రణాళిక - వివిధ కార్యక్రమాలు :**

1. నిరుద్యోగ నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చారు. కావున ఉపాధి కల్పన కోసం ఐఆర్‌డీపీని 1980లో దేశ వ్యాప్తంగా విస్తరించారు. ఉపాధిని కల్పించి గ్రామీణుల ఆదాయాలను మెరుగుపరచటం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని (నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్-ఎన్‌ఆర్‌ఇపి) ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటుగా పనిదినాలలో 50% నిధులను ఆహారధాన్యాల రూపంలో 50% నగదు రూపంలో కేంద్రం చెల్లిస్తుంది. 1980 ఏప్రిల్ 15న రెండవ దఫా బ్యాంకులను జాతీయం చేసారు. ఇదే కాలంలో బ్లూ రెవల్యూషన్ (నీలి విప్లవం) ప్రారంభించబడినది.
2. 1982లో ఎక్జిమ్ బ్యాంక్, గ్రామీణ మహిళ, శిశు అభివృద్ధి పథకం (డ్వాక్రా), జులై 12న నాబార్డ్‌ను ఏర్పాటు చేసారు.
3. 1983లో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి విద్యావంతులైన పట్టణ నిరుద్యోగ యువకుల స్వయం ఉపాధి పథకం (సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీమ్ ఫర్ ద ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయిడ్ యూత్ -ఎస్‌ఇయువై) ను ఏర్పాటు చేసారు. ఇదే సంవత్సరంలో భూమి లేని గ్రామీణు లకు ఉపాధి కల్పన హామీ కింద సంవత్సరంలో 100 రోజులు పని కల్పించడం కోసం రూరల్ లాండ్‌లెస్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం (ఆర్‌ఎల్‌ఇజిపి)ని ఏర్పాటు చేసారు.
4. 1984లో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జిఎఐఎల్)ను, 1985లో ఇండస్ట్రియల్ రికన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బిఐ)ని, ఇదే సంవత్సరంలో తివారీ కమిటీ సిఫార్సుల మేరకు సిక్ ఇండస్ట్రియల్ కంపెనీ ఆక్ట్-(యస్ఐసి యాక్ట్) ను ఏర్పాటు చేసారు. 1985లో ఇందిరా ఆవాస్ యోజన ఏర్పాటు చేసారు.

**6వ ప్రణాళిక-విజయాలు :**

- ఆరవ ప్రణాళిక ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రణాళిక ప్రారంభంలో 47% ఉన్న పేదరికం 37% తగ్గినది. ప్రణాళిక వృద్ధి లక్ష్యం 5.2% కాగా 5.7% వృద్ధి నమోదైంది. ఇది ఒక విజయవంతమైన ప్రణాళిక.
- ఈ ప్రణాళిక గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు దోహదపడింది. దీనితో పాటు విద్యాస్థాయి, పారిశుద్ధ్యం, పర్యావరణ నిర్వహణ, పోషకాహారం, పనిపరిస్థితులు పెంచడానికి సహాయపడింది.
- ఈ ప్రణాళికా కాలంలో వ్యవసాయ వృద్ధిరేటు 4% నమోదై ఆహారధాన్యాల ఉత్పత్తి (179 మిలియన్ టన్నులు) పెరిగింది. కావున 1983-84 కాలాన్ని 'రెండవ హరిత విప్లవం'గా పరిగణిస్తాం. దీనితో భారతదేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి సాధించిన దేశంగా పరిగణించబడింది.
- మొదటి సారిగా జాతీయ రహదారి వ్యవస్థ స్థాపించబడినది. పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా ట్రాఫిక్ అవస్థాపనను మెరుగుపరచడానికి అనేక రహదారులు విస్తరించబడ్డాయి.
- ఆర్థిక సరళీకరణ ప్రక్రియ ప్రారంభం. పర్యాటక రంగం విస్తరించింది. రేషన్ దుకాణాలను మూసివేసి ధరల పరిమితులను తొలగిం చారు. అధిక జనాభా ఒత్తిడిని నివారించడానికి కుటుంబ నియంత్రణ విస్తరించబడినది. పేదరికంలో నివసించే వారిశాతం 1977-78లో 48.3% నుండి 1984-85 నాటికి 36.90%కి పడిపోయింది. కావున 6వ ప్రణాళిక పేదరికంపై ప్రత్యక్ష చర్యలను చేపట్టిన ప్రణాళికగా పేర్కొంటాం.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అంతర్జాతీయం

**నవంబర్ 12 - నవంబర్ 19**

- 2023 విశ్వ సుందరి కిరీటాన్ని నికరాగ్వాకు చెందిన షెన్నిస్ పలాసియోస్ గెల్చుకుంది. 23ఏండ్ల షెన్నిస్.. నికరాగ్వాలో ఆడియో విజువల్ నిర్మాత, మానసిక కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈపోటీలలో మిస్ థాయ్‌లాండ్ అన్టోనియా పోర్సిల్డ్ మొదటి రన్నరప్‌గా, మిస్ ఆస్ట్రేలియా మోరయా విల్సన్ రెండో రన్నరప్‌గా నిలిచారు. శాన్‌సాల్వడార్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో 84మంది పోటీపడ్డారు. భారత్‌కు చెందిన మిస్ ఇండియా శ్వేత శారద టాప్ 20లో నిలిచారు. తొలిసారి పాకిస్థాన్ తరపున ఎరికా రాబిన్ పాల్గొన్నారు.
- పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్ర సంస్థపై ఇజ్రాయిల్ నిషేధం ప్రకటించింది.
- ఆఫ్రికా దేశమైన లైబీరియా నూతన అధ్యక్షుడిగా జోసఫ్ బోయకై ఎన్నికయ్యారు.
- వివిధ నగరాల్లో కొత్త కాన్సులేట్ కార్యాలయాల ఏర్పాటుతో అమెరికా వీసా దరఖాస్తుల పరిశీలన మరింత వేగవంతం కానున్నదని భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గ్రాసెట్టీ అన్నారు. 'హైదరాబాద్ కాన్సులేట్ కార్యాలయంలో సిబ్బందిని పెంచటం, బెంగళూరు, అహ్మదాబాద్‌లో కొత్త కాన్సులేట్స్ త్వర లో అందుబాటులోకి రావటంతో వీసా ప్రక్రియకు సంబంధించి వెయిటింగ్ టైమ్, బ్యాక్‌లాగ్‌ల సంఖ్య మరింత తగ్గుముఖం పడుతుందన్నారు.
- మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ సభ్యుడు తాజ్ మహమ్మద్‌ను పాకిస్తాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. జైషే ముఠాలో అత్యంత కీలకమైన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్. ముఖ్యంగా ఇండియాలో పఠాన్‌కోట్, నగ్రోటా, యూరీ, పుల్వామా వంటి ఉగ్ర దాడుల్లో అతినిదే కీలక పాత్ర. 1999లో అఫ్గానిస్థాన్‌లోని కాంద హార్‌లో భారత విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో రవూఫ్ ప్రధాన సూత్రధారి. అంతేగాక, 2001లో భారత పార్లమెంట్‌పై ఉగ్రదాడి, 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో భారత వాయుసేన స్థావరంపై దాడి, అలాగే 2014-2019 మధ్య భద్రతా సిబ్బందిపై జరిగిన అనేక దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలున్నాయి
- ఆఫ్రికా ఖండంలోని జింబాబ్వే దేశంలో కలరా మహమ్మారి విజృంభిస్తున్నది. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 152 మంది మరణించారు.
- అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్ మిల్లా బాధ్యతలు స్వీకరించనున్నారు.
- తమ దేశంలో ఉన్న సైనికులను భారత్ ఉప సంహ రించుకోవాలని మాల్దీవుల నూతన అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కోరారు.
- కుక్క మాంసంపై నిషేధం విధించాలని దక్షిణ కొరియా ప్రభుత్వం నిర్ణయించింది.
- ఓపెన్ ఏఐ తాత్కాలిక సీఈవోగా మిరా మురాటీ నియమితులయ్యారు.
- విదేశాలకు చెందిన ఒక్క అంగుళం భూమిని కూడా తాము ఆక్రమించలేదని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అన్నారు.
- స్పెయిన్ ప్రధానిగా పెడ్రో శాంచెజ్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన తాత్కాలిక ప్రధానిగా వ్యవహ రిస్తున్నారు.
- ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజాలో మానవతా సహాయం కోసం యుద్ధాన్ని నిలిపివే యాలని డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం చేసింది.
- యుద్ధ నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలపై సిరియా అధ్యక్షుడు బషర్ అషద్, అతని సోదరుడు, మరో ఇద్దరు ఆర్మీ జనరల్స్‌పై ఫ్రెంచ్ న్యాయస్థానం అభిశంసించింది.
- హిందు మహాసముద్రంలో చైనా-పాక్ నౌకాదళాలు సంయుక్తంగా విన్యాసాలు చేస్తున్నాయి.
- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు వెళ్లారు. శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సుకు యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ అమెరికా వెళ్లారు.
- ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజాలో మానవతా సహాయం కోసం యుద్ధాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని ఆమోదించింది. ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి 12 దేశాలు మద్దతు తెలిపారు. అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు.
- పాలస్తీనా ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంతో పాటు అక్కడ స్థిరపడటాన్ని ఖండిస్తూ యునైటెడ్ నేషన్స్ (యూఎన్)లో చేసిన తీర్మానానికి భారత్ మద్దతు తెలిపింది. అమెరికా, కెనడా సహా ఏడు దేశాలు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. పద్దెనిమిది దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఓ నియంత అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి వ్యాఖ్యానించారు.
- గాజా ఆస్పత్రిలో వెయ్యి మందిని బందీ చేసిన హమాస్ ఉగ్రవాది, కమాండర్ అహ్మద్ సియామ్ హతమయ్యాడు.
- బ్రిటన్ హోంశాఖ మంత్రి సుయెల్లా బ్రెవర్‌మాన్‌ను మంత్రి పదవి నుంచి తొలగించారు.





# వీక్లీ రౌండప్

# జాతీయం

**నవంబర్ 12 - నవంబర్ 19**

- రాజస్థాన్ రాష్ట్రం కోటా నగరంలోని చంబల్ రివర్ ఫ్రంట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గంటను ఏర్పాటు చేస్తున్నారు.
- రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను క్లియర్ చేయకపోవటంపై తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ మృగశిర నక్షత్రంలో అభిజీత్ ముహూర్తంలో 12.20 గంటలకు రామ్‌లల్లాకు రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు.
- పంజాబ్‌లో పుట్టి 50 ఏళ్ల నుంచి ఐర్లాండ్‌లో నివసిస్తున్న 'నడక వీరుడు' వినోద్ బజాజ్ (73) గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లో రెండోసారి చోటు దక్కించుకునేందుకు సిద్ధమయ్యారు. నడకలో ఇప్పటికే ఓసారి ప్రపంచ రికార్డు సృష్టించిన ఆయన తాజాగా 1,114 రోజుల్లో ఒంటరిగా 80 వేల కిలోమీటర్లకుపైగా నడిచి తన రికార్డును తానే అధిగమించాడు. ఇది భూగోళాన్ని రెండుసార్లు చుట్టివచ్చినంత దూరానికి సమానం. గత వారం ఈ ఫీట్‌ను పూర్తిచేసిన వినోద్ బజాజ్.. దీన్ని 'డబుల్ ఎర్త్ వాక్'గా అభివర్ణించారు.
- దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో అత్యధిక తలసరి ఎన్‌ఎస్‌డీపీ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రూ.3.08 లక్షలతో టాప్‌లో నిలిచింది.
- ప్రపంచ సగటు కంటే రెట్టింపు స్థాయిలో భారత్‌లో సైబర్ నేరాలు జరుగుతున్నాయని జాతీయ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ ఎం యూ నాయర్ పేర్కొన్నారు.
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ ఎస్.వెంకటరమణన్ కన్నుమూశారు.
- ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ హర్యానా ప్రభుత్వం చేసిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని పంజాబ్, హర్యానా హైకోర్టు తెలిపింది.



- ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ మీటింగ్‌లో మాట్లాడుతూ చర్చల ద్వారా ఇజ్రాయిల్, హమాస్ సమస్యను పరిష్క రించు కోవాలని ప్రధాని మోదీ సూచించారు.
- జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో ఇకపై దేశంలో ఫైటర్ జెట్ల ఇంజిన్ల తయారీకి అమెరికా అన్ని అను మతులు జారీ చేసింది. ఈ సందర్భంగా డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వీ కామత్ మాట్లాడుతూ ఎల్‌సీఏ మార్క్-2 ఇంజిన్లు స్వదేశీ అధునాతన మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని మొదటి రెండు స్క్వాడ్రన్‌లను అమెరికన్ కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేస్తుందని తెలిపారు.
- బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాదికి పొడిగించే అవకాశం ఉన్నదని బ్లూమ్‌బర్గ్ నివేదిక పేర్కొన్నది.
- న్యూస్‌క్లిక్ టెర్రర్ కేసులో అమెరికాకు చెందిన మిలియనీర్ నెవిల్లీరాయ్ సింఘంకు (Neville Roy Singham) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది.
- వ్యభిచారాన్ని నేరంగా పరిగణించాలని భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) బిల్లును పరిశీలించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం మంగళవారం కేంద్రానికి సిఫారసు చేసింది
- ఆతిథ్యరంగ దిగ్గజం, ఒబెరాయ్ గ్రూప్ గౌరవ చైర్మన్ (Chairman Emeritus of the Oberoi Group) పృథ్వీ రాజ్ సింగ్ ఒబెరాయ్ మరణించారు.
- ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. శిథిలాలు, సొరంగం ప్రవేశ ద్వారం మధ్య దూరం ఎంత ఉందో అధ్యయనం చేయడానికి రెండుసార్లు డ్రోన్ సర్వే చేశారు. పైపు డ్రిల్లింగ్ మిషన్ ద్వారా లోపల చిక్కుకుపోయిన కార్మికులకు అధికారులు ప్లాస్టిక్ బాటిళ్లలో ఆహారాన్ని పంపిణీ చేశారు. కూలీలు ఆరోగ్యంగా ఉండేందుకు పైపుల ద్వారా కిచెడీ, నారింజ, అరటిపండ్లు, యాపిల్స్ పంపిణీ చేశారు.
- ఉత్తర్‌ప్రదేశ్‌లో హలాల్ సర్టిఫైడ్ ఉత్పత్తుల తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయాలపై నిషేధం విధిస్తూ గత శనివారం యోగి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ంది. యూపీలో హలాల్ వస్తువులను నిషేధించిన తరువాత బజరంగ్‌దళ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా హలాల్ ఉత్పత్తులను నిషేధించాలనే డిమాండ్ ను తెరపైకి తీసుకొచ్చింది. ఈఉత్పత్తులతో వచ్చిన డబ్బుతో ఉగ్రవాదులకు, వారి కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నాయని భజరంగ్ దళ్ ఆరోపిస్తోంది.
- భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ).. తీసుకొచ్చిన 'వుయ్ కేర్' ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గడువు వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకూ పొడిగించారు. దీనిలో ఐదేండ్ల నుంచి 10 ఏండ్ల లోపు గడువు గల ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ పొందవచ్చు.

# రాష్ట్రీయం

- ప్రఖ్యాత బిజినెస్ మ్యాగజైన్ ఫోర్బ్స్. భారత రాష్ట్రాల జీడీపీ, తలసరి జీడీపీపై ప్రత్యేక కథనం ప్రచు రించింది. వివిధ రాష్ట్రాల జీడీపీ, తలసరి జీడీపీ ఎంత అనేది పేర్కొంటూ ఓ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో చిన్నరాష్ట్రాలైన సిక్కిం, గోవా తర్వాత తెలంగాణ టాప్‌లో నిలిచింది. ఒక ప్రాంతంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తు, సేవలను ఆ ప్రాంత జనాభాతో భాగిస్తే వచ్చేదే తలసరి జీడీపీ. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఫోర్బ్స్ ఈ జాబితాను విడుదల చేసింది.
- హైదరాబాద్‌కు చెందిన ఘజాలా హష్మీ అమెరికాలోని వర్జీనియా స్టేట్ సెనేట్‌కు వరుసగా మూడో సారి ఎన్నికయ్యారు.



- హైదరాబాద్ మింట్‌లో తయారైన ఎన్టీఆర్ స్మార నాణేలకు విశేష స్పందన లభిస్తోంది. రెండున్నర నెలల్లో 25వేల నాణేలు అమ్ముడుపోవడం దేశంలోనే సరికొత్త రికార్డని మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు వెల్లడించారు.
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలుపై కేంద్ర హోం శాఖ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహిస్తోంది. హోం శాఖ కార్యదర్శి నేతృ త్వంలో ఈ సమావేశం జరు గుతోంది. ఏపీ విభజన జరిగి దాదాపు పదేళ్లు కావ స్తున్నా ఇంకా చాలా అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇదే విషయంపై ఇప్పటికే ఇరు రాష్ట్రాలు పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవుతున్నారు.
- భారతీయ నౌకాదళం యాంటీ షిప్ మిస్సైల్ ను పరీక్షించింది.

**ఆరోసారి ప్రపంచకప్ కైవసంచేసుకున్న ఆస్ట్రేలియా**

- వరుసగా పది మ్యాచ్‌లు నెగ్గి ఫైనల్ చేరిన రోహిత్ సేన..ఆఖరి సమరంలో చేతులెత్తేసింది. ఫైనల్లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచి ఆరోసారి ప్రపంచకప్ కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగు లకు ఆలౌటైంది. ఈ ప్రపంచ కప్‌లో భారత్‌ఆలౌట్ కావడం ఇదే తొలిసారి. అనంతరం లక్ష్యఛేదన లో ఆస్ట్రేలియా 43 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది.
- హెడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.
- ఈ టోర్నీలో అత్యధిక (31) సిక్సర్లు కొట్టిన ఘనత రోహిత్‌దే.
- ఒక వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా రోహిత్ (597) అగ్రస్థానంలో నిలిచాడు. గత వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (578) చేసిన స్కోరును రోహిత్ అధిగమించాడు.
- ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన మూడో భారత ప్లేయర్‌గా కోహ్లీ నిలిచాడు. అంతకు ముందు 2003లో సచిన్ టెండూల్కర్, 2011 యువరాజ్ సింగ్ ఈ పురస్కారం దక్కించుకున్నారు.
- ప్రైజ్ మనీ- ఆసీస్‌కు రూ.33కోట్లు, భారత్‌కు రూ.16కోట్లు లభించాయి.

